

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 51 వెల : 4 పేజీలు : 08 శనివారం 20 - 06 - 2026



## రూ.27 కోట్లతో అరణ్యారామం

- శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్
- మంగళగిరి బ్రహ్మానందపురం అటవీప్రాంతంలో అరణ్యారామం నిర్మాణం
- సుమారు రూ.27 కోట్ల వ్యయంతో అరణ్యారామం నిర్మాణం

**వార్త వేకువ , అమరావతి, జూన్ 19 :** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వన్యప్రాణుల సంరక్షణకు పలు కార్య క్రమాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా బ్రహ్మానందపురం - మిగతా 2 లో

## ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునేలా
# బ్యాంకర్లు సహకరించాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై చర్చ
- వ్యవసాయ రంగం, ఎంఎస్ఎంఈ, స్వయం సహాయ సంఘాలపై సమీక్ష
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళిక విడుదల




**వార్త వేకువ , అమరావతి, జూన్ 19 :** రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకునేందుకు వీలుగా సహకారం అందించాలని బ్యాంకర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయం ఐదో బ్లాక్‌లో 235వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ రంగాలకు రూ.8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఓ ప్రత్యేక ఎస్ఓపీని రూపొందించాలని సూచించారు.వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ.5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ.2.70 లక్షల కోట్లు ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ.3.60 లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ.2 లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ.10,693 కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని - మిగతా 2 లో

## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు



- హోంమంత్రి అనితపై వ్యాఖ్యల నేపథ్యంలో అమర్‌నాథ్‌పై మహిళా కమిషన్ సీరియస్
- ఈ నెల 24న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపిన కమిషన్
- తన వ్యాఖ్యలను టీడీపీ వక్రీకరించిందన్న గుడివాడ అమర్‌నాథ్
- మహిళల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ భావన

**వార్త వేకువ , అమరావతి, జూన్ 19 :** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసినట్లు కమిషన్ స్పష్టం చేసింది. వివరణ - మిగతా 2 లో

# ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు

- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ప్రకటన
- మోటారు వాహనాల కన్నా పాదచారులకే అధిక ప్రాధాన్యం
- ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ స్థానిక సంస్థల బాధ్యత అని స్పష్టీకరణ
- కర్ణాటకలో బాలుడి మృతి ఘటనపై విచారణ సందర్భంగా కీలక తీర్పు



**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 19 :** దేశంలో పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, నిర్వహించే ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం - మిగతా 2 లో

## పరీక్షల నిర్వహణల్లో లోపాలతో
## ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి

- ప్రధానికి కాక్రోచ్ పార్టీ చీఫ్ లేఖ
- పరీక్షల్లో గందరగోళం కారణంగా విద్యార్థుల బలవన్మరణంపై కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు దీప్కే ఆందోళన
- బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ప్రధాని మోదీకి లేఖ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్




**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 19 :** దేశంలో పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, పేపర్ లీక్‌ల వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పరీక్షల గందరగోళం కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. తమ జీవిత కాలపు సొమ్మును ధారపోసి చదివించిన పిల్లలనే కోల్పోయి, ఆ కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలన్న తమ సంస్థ డిమాండ్‌ను దీప్కే - మిగతా 2 లో

## ట్రంప్ మాట బేఖాతరు
## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు




- దక్షిణ లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- వైమానిక దాడుల్లో దాదాపు 16 మంది మృతి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం
- ఒప్పందం ప్రకారం లెబనాన్‌పైనా సైనిక చర్యలు ఆపాలి
- అమెరికా హెచ్చరికలను బేఖాతరు చేసిన నెతన్యాహు


## పారేసే ఉడన్ నూడుల్స్‌తో
# కాగితం తయారు!




- నూడుల్స్ తో జపాన్ శాస్త్రవేత్తల వినూత్న సృష్టి
- ఈ కాగితం దృఢంగా ఉండటంతో పాటు పూర్తిగా మట్టిలో కలిసిపోతుంది
- ఒక సర్వింగ్ నూడుల్స్‌తో 5 నుంచి 10 ఏ4 సైజు షీట్ల తయారీ
- స్థానిక సంస్థ భాగస్వామ్యంతో వికలాంగులకు ఉపాధి కల్పన

## మా అత్త త్వరగా చనిపోయేలా చూడు స్వామీ

- అనంతపురం ఆలయ హుండీలో కోడలి వింత మొక్కు.. అవాక్కైన అధికారులు!
- అనంతపురం జిల్లా ఆలయ హుండీలో వెలుగులోకి వచ్చిన వింత కోరిక
- మా అత్త చనిపోవాలంటూ ఓ మహిళ కరెన్సీ నోటుపై రాసి హుండీలో వేసిన వైనం
- అత్త వేధింపులు తట్టుకోలేకపోతున్నానని నోటుపై రాసిన సదరు మహిళ
- కుటుంబ కలహాలు, మానసిక ఒత్తిళ్లకు ఇది నిదర్శనమని చర్చ






## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- సంగారెడ్డిలో రాహుల్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు
- రాహుల్ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్న జగ్గారెడ్డి
- దేశం కోసం మోదీ ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్న

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 19 :** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన మార్క్ పొలిటికల్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో - మిగతా 2 లో

## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన




- జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే
- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు
- జూన్ 25 నుంచి ఇంటింటికి వచ్చి వివరాల సేకరణ
- సుమారు 25 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతిపెద్ద కసరత్తు
- సన్నద్ధతపై అధికారులతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమీక్ష

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 19 :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. సుమారు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) - 2026' కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి - మిగతా 2 లో

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం
# 15 వేల మందితో ప్రతిజ్ఞ

- యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ
- తెలంగాణ విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారన్న సీఎం రేవంత్ రెడ్డి
- విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని స్పష్టీకరణ
- గవర్నర్‌తో కలిసి విద్యార్థులకు యంగ్ ఇండియా కిట్లు పంపిణీ చేసిన సీఎం



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 19 :** పదేళ్లలో విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ప్రభుత్వ, గురుకుల విద్యార్థులకు యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా 15 వేల మంది విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని ప్రశంసించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ప్రతిష్ఠాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యార్థులకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ చేశారు. గురుకుల విద్యార్థులకు 22 - మిగతా 2 లో

# సంపాదకీయం

## మతవివాదంలో మాన్!

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు పోబోతున్న తరుణంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పెద్ద వివాదంలోనే చిక్కుకున్నారు. ఆ వీడియోలో ఉన్నది నేను కాదు, అది ఫేక్ అంటూ ఆయన చేసిన వాదనను సిక్కుల అత్యున్నత ఆధ్యాత్మిక, మత సంస్థ అకాల్‌తఖ్త్ తిరస్కరించి, ఆయనను 'గురుద్రోహి'గా ప్రకటించింది. సిక్కు గురువుల చిత్రపటాలపై భగవంత్ మాన్ మద్యం చల్లుతున్నట్టుగా ఉన్న ఆ వీడియో కృత్రిమమేథతో సృష్టించినదని, అందులో ఉన్న వ్యక్తి కొలతలకూ తనకూ పోలికే లేదని అకాల్‌తఖ్త్ ముందు మాన్ వాదించారు. కానీ, ఐదుగురు సింగ్ సాహెబ్‌ల సమావేశం ఆయనను దోషిగా నిర్ధారించింది. భారత ప్రభుత్వం గుర్తించిన రెండు అత్యున్నతస్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌లలో ఆ వీడియోను పరీక్షిస్తే అది నకిలీది కాదని, ఏఐతో రూపొందించలేదని నిర్ధారణ అయిందంటూ గురుద్రోహి మాన్‌తో సిక్కు సమాజం ఏ సంబంధాలూ పెట్టుకోకూడదని అకాల్‌తఖ్త్ ఆదేశాలు జారీ చేసింది. ఇలా వెలివేయడంతో పాటు, ఆప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ఒక చట్టంమీద వివరణ కోరుతూ మొత్తం మంత్రివర్గాన్ని, అన్ని పార్టీలకు చెందిన సిక్కు ఎమ్మెల్యేలను ఈనెల 29న తమ సమక్షంలో హాజరుకావాలని అకాల్‌తఖ్త్ ఆదేశాలు జారీచేసింది. గురుగ్రంథ్ సాహెబ్‌ను అవమానపరచినవారికి శిక్షలు విధించే ఈ చట్టాన్ని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ)ని సంప్రదించకుండా తేవడం వెనుక పంథ్‌ను చీల్చే, దాని అధికారాలను లాక్కొనే దురుద్దేశాలు ఉన్నాయన్నది అకాల్‌తఖ్త్ వాదన. మాన్‌ను అది 'పంథ్ విరోధి'గా ప్రకటించింది. మతపెద్దల ఆదేశాలు, ఆగ్రహాలు మాన్ ప్రభుత్వాన్ని తక్షణం కూల్చకపోయినా, మతంతో ముడిపడిన ఈ వివాదాన్ని మిగతాపార్టీలు చక్కగా ఉపయోగించుకుంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తరువాత కూడా ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగుతాడని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇటీవలే ఘనంగా ప్రకటించారు కూడా. మాన్ రాజీనామా చేయాలని విపక్షం అంతా పట్టుబడుతోంది. మతంతో గేమ్స్ వద్దు, వెంటనే దిగిపో అని కాంగ్రెస్, బీజేపీ నాయకులు హితోపదేశం చేస్తున్నారు. చివరకు, ఇదే మతదూషణ నిందను గతంలో ఎదుర్కొని బాధలు పడ్డ బాదల్ కూడా ఈ పరిణామాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్నారు. అకాల్ తఖ్త్ సాహెబ్ సర్వోన్నత అధికారాన్ని గౌరవించి తప్పుకో, లేదా మళ్ళీ మరో నేరం చేసినవాడవవుతావని హెచ్చరిస్తున్నారు. మాన్ ఎన్ని వివరణలు ఇచ్చినా, అకాల్‌తఖ్త్ చర్యలు ఆయన ప్రభుత్వంమీద తీవ్ర ఒత్తిడి పెంచాయి. సజీవ గురువుగా సిక్కులు గౌరవించే గురుగ్రంథ్ సాహెబ్ అపవిత్రం కాకుండా నిలువరించడానికి ఒక సవరణ చట్టాన్ని తెచ్చి కూడా ఆయన మత పెద్దల ఆదరణ పొందలేకపోయారు. అకాల్‌తఖ్త్‌లో కొందరు తనకు వ్యతిరేకంగా ఈ కుట్ర చేశారని ఆయన వాదన. ఆ పీఠాన్ని గౌరవిస్తున్నట్టుగా మాట్లాడుతూనే, ఈ పరిణామాన్ని పెద్దగా పట్టించుకోనట్టుగా నటిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఆయన ప్రజలకే జవాబుదారీ కానీ, అకాల్‌తఖ్త్‌కు జడవాల్సిన అవసరం కూడా లేదు. కానీ, అంతిమంగా ఓటర్లు ఈ 'గురుద్రోహి' విషయంలో ఎలా ఆలోచిస్తారన్నదే ముఖ్యం. ఎమ్మెల్యేలు, మంత్రులను సైతం అకాల్‌తఖ్త్ తన ముందుకు రమ్మంటూ ఆదేశాలు జారీచేసింది. అసెంబ్లీ, గవర్నర్, న్యాయస్థానాలు, రాజ్యాంగానికి మాత్రమే జవాబుదారీగా ఉండాల్సిన వాళ్ళని ఈ మతపీఠం తనకు సమాధానం చెప్పుకోవాలని అంటోంది. గురుగ్రంథ్ సాహెబ్ గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టాల్సిన ఆ సంస్థ సదరు చట్టం బలహీనంగా ఉన్న పక్షంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు, దానిని అపవిత్రం చేసే చర్యల నిరోధానికి మరింత గట్టిగా కృషిచేయమని కోరవచ్చు. కానీ, అత్యంత కఠినమైనదిగా పలువిమర్శలు ఎదుర్కొన్న ఓ చట్టాన్ని అది కేవలం తమ అధికారాలను బలహీనపరుస్తుందన్న అనుమానంతో తప్పుబడుతోంది. దాని రూపకల్పనలో పాలుపంచుకున్న వారందరినీ తనముందుకు వచ్చి సమాధానం చెప్పుకోవాలని అంటోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, గతంలో అకాల్‌తఖ్త్ చర్యలూ, నిర్ణయాల కారణంగా దెబ్బతిన్న వారు సైతం ఇటువంటి సందర్భాలు తలెత్తినప్పుడల్లా మళ్ళీ దానినే సమర్థించుకురావడం. ఇక, మాన్ అంతిమంగా ఓటర్ల మనసు గెలుచుకుంటారో లేదో వచ్చే ఏడాది మాత్రమే తేలుతుంది.

## ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునేలా బ్యాంకర్లు సహకరించాలి

మొదటిపేజీ తరువాయి - రుణ ప్రణాళికలో ఖరారు చేశారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ.70 వేల కోట్లు, గృహ నిర్మాణానికి రూ.11,500 కోట్లు, విద్యా రుణాలకు రూ.2,500 కోట్లు కేటాయిస్తున్నట్లు రుణ ప్రణాళికలో వెల్లడించాయి. 2025-26లో వ్యవసాయ రంగానికి రూ. 3 లక్షల 86 వేల 249 కోట్ల రుణం ఇచ్చినట్లు బ్యాంకర్లు వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. లక్షా 17 వేల 357 కోట్లు, ప్రాధాన్యతా రంగానికి రూ. 5 లక్షల 19 వేల 693 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో రుణ వితరణ 137 శాతం మేర ఉన్నట్టు బ్యాంకర్లు సీఎం చంద్రబాబుకు వివరించారు.


## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి - ఇచ్చేందుకు జూన్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు కమిషన్ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని అమర్‌నాథ్‌ను నోటీసులో ఆదేశించారు. తన వ్యాఖ్యలకు సంబంధించి తగిన ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా స్పందించని పక్షంలో, అందుబాటులో ఉన్న ఫిర్యాదులు, వీడియో క్లిప్‌లు, ఇతర ఆధారాల బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషన్ హెచ్చరించింది. ఇటీవల మంత్రి అనితను ఉద్దేశిస్తూ అమర్‌నాథ్ పరుష వ్యాఖ్యలు చేశారు. ఆమెను "మేకప్ మినిస్టర్" అని, ఆమె మేకప్‌తో గోడలకు పుట్టీ పెట్టుకోవచ్చని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. అయితే, తన వ్యాఖ్యలపై అమర్‌నాథ్ తర్వాత స్పందించారు. టీడీపీ తన మాటలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తోందని ఆరోపించారు. తాను మహిళలను గానీ, ఏ వర్గాన్ని గానీ కించపరచలేదని, ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు మాత్రమే బదులిచ్చానని తెలిపారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, భవిష్యత్తులో అనిత తీరు మారకపోతే ఇలాగే స్పందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను మహిళల గౌరవానికి భంగం కలిగించేవిగా పరిగణిస్తూ మహిళా కమిషన్ ఈ చర్యలు చేపట్టింది.

## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన

మొదటిపేజీ తరువాయి - చేపట్టనున్నారు. ఈ కార్యక్రమ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తారు. నకిలీ, మరణించిన మరియు చిరునామా మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 35,000 మందికి పైగా బీఎల్ఓలు, దాదాపు 26,000 మంది బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు. 2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 3.39 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఈ సర్వేలో సమగ్రంగా పరిశీలించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు




మొదటిపేజీ తరువాయి - కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ కష్టపడి నిర్మించిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను... నేటి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటీకరణ చేస్తూ లూటీ చేస్తోందని మండిపడ్డారు. "నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రాహుల్ గాంధీ ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరా గాంధీ), తండ్రి (రాజీవ్ గాంధీ), తల్లి (సోనియా గాంధీ) ఈ దేశం కోసం ఏం త్యాగాలు చేశారో, ఎలాంటి సంస్థలు నిర్మించారో నేను ఆధారాలతో సహా వివరిస్తా. మరి గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారో బీజేపీ నేతలు సమాధానం చెబుతారా?" అని సూటిగా ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని... ఈ లెక్కన దేశ యువతకు ఇప్పటివరకు ఏకంగా 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశం బాగుపడాలన్నా, నిరుద్యోగం అంతమవ్వాలన్నా రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కాకుండా.. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల జ్ఞాపకార్థం జగ్గారెడ్డి దంపతులు దాదాపు 350 మంది పాఠశాల చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

# రూ.27 కోట్లతో అరణ్యారామం



మొదటిపేజీ తరువాయి - అటవీ శాఖ ప్రాంతంలో 'అరణ్యారామం' అనే పేరిట నిర్మించనున్న భవనానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు చిత్తూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోకి సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న ఏనుగుల రాకపోకలను మానిటరింగ్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వీటికోసం రెండు హెక్టార్లలో భవనం నిర్మించనున్నారు. భూమి పూజ అనంతరం పవన్ కల్యాణ్ అనంతరం ఎయిమ్స్‌కు వెళ్లే మార్గంలో మొక్కలు నాటారు. అరణ్యారామం డిజైన్లను పరిశీలించారు. అక్కడ కల్పించబోయే సౌకర్యాలు, అందించే శిక్షణ గురించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని దూలపల్లిలో అటవీ అధికారుల శిక్షణ కేంద్రం ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత శిక్షణకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అరణ్యారామం పేరుతో శిక్షణ కేంద్రానికి అడుగులు పడ్డాయి. అరణ్యారామం భూమిపూజ అనంతరం అటవీ శాఖ సిబ్బందితో కలిసి పవన్ ఫొటోలు దిగారు. అటవీ శాఖ తరపున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్వయంగా ఓ మొక్క నాటి ప్రారంభించారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, అటవీ శాఖ స్పెషల్ సెక్రటరీ కాంతిలాల్, దండి అటవీ దళపతి చలపతిరావు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఎలాంటి యుద్ధ వాతావరణం కనిపించకూడదు. వాటి వల్ల మనుషులకు, మనుషుల వల్ల వాటికి ఎలాంటి ప్రాణాపాయం ఉండకూడదు. ఈ లక్ష్యాలతోనే రూపుదిద్దుకుంది ప్రాజెక్టు. దీనికి గతంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.

## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు

మొదటిపేజీ తరువాయి - చేసింది. మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి) (దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లలో భాగంగానే ఫుట్‌పాత్‌పై నడిచే హక్కు కూడా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. గౌరవప్రదమైన జీవనానికి సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అత్యవసరమని, వాటిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జస్టిస్ నరసింహ తన తీర్పులో వివరించారు. కర్ణాటకలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఈ తీర్పునకు నేపథ్యంగా నిలిచింది. పాఠశాలకు వెళుతున్న ఒక బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు మరణించాడు. ఆ ప్రాంతంలో సరైన ఫుట్‌పాత్ లేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. ఈ కేసులో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని నగరాల్లో ఫుట్‌పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఆక్రమణలకు గురికావడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కోర్టు ప్రస్తావించింది. దీనిని ఒక నాగరికతా సమస్యగా న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు ఉన్న ప్రతిచోటా ఫుట్‌పాత్‌లను నిర్మించి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, పంచాయతీలదేనని గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. ఈ చారిత్రాత్మక తీర్పు భవిష్యత్తులో పట్టణ ప్రణాళిక విధానాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## పరీక్షల నిర్వహణల్లో లోపాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి

మొదటిపేజీ తరువాయి - పునరుద్ఘాటించారు. ఒకవేళ ప్రభుత్వం ఈ విషయంలో వెనకడుగు వేస్తే, ప్రస్తుత విద్యా వ్యవస్థలోని లోపాలను అంగీకరిస్తున్నట్లుగానే భావించాల్సి ఉంటుందని చెప్పారు. పరీక్షల అనిశ్చితి భరించలేక గత కొన్ని వారాల్లోనే దేశంలో 11 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని, అందులో 5 మరణాలు గడచిన 48 గంటల్లోనే జరిగాయని మోదీకి రాసిన లేఖలో అభిజీత్ పేర్కొన్నారు. అయితే, మంత్రి ధర్మేంద్రను తొలగించడం ప్రభుత్వ బలహీనతను కాకుండా జవాబుదారీతనం పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. మరోవైపు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విద్యా వ్యవస్థలో తక్షణ సంస్కరణలు తీసుకురావాలని తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం పూర్తిగా సన్నగిల్లుతుందని దీప్కే పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, జూన్ 20న కాక్రోచ్ జనతాపార్టీ రెండోసారి తన నిరసన ప్రదర్శనను చేపట్టనుంది. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తన నిరసనలను కొనసాగించనుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చింది. అంతకుముందు, జూన్ 6న చేపట్టిన నిరసన కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగిన అవకతవకల ఆరోపణలపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే, మొదటి నిరసనకు మంచి స్పందన రావడంతో, ప్రస్తుతం ఉద్యమాన్ని దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించాలని సీజేపీ యోచిస్తోంది.

# ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు



మొదటిపేజీ తరువాయి - ఇరాన్-అమెరికా మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన గంటల్లోనే మళ్లీ ఉద్రిక్తతలు మొదల య్యాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఆందోళనకరంగా మారింది. దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై గురువారం రాత్రి నుంచి దాడులు కొనసాగుతున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. మరోవైపు హెజ్బొల్లా కూడా ఆ ప్రాంతంలో తీవ్ర ఘర్షణ జరుగుతోందని తెలిపింది. ఈ పరిణామం ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన తాజా ఒప్పందానికి సవాల్‌గా మారింది. ఆ ఒప్పందం ప్రకారం లెబనాన్‌తో సహా అన్ని ప్రాంతాల్లో సైనిక చర్యలు వెంటనే నిలిపివేయాలి. అలాగే లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సి ఉంటుంది. అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం వెనక్కి తగ్గేది లేదనే సంకేతాలు ఇచ్చారు. హెజ్బొల్లా నుంచి ముప్పు పూర్తిగా తొలగే వరకు లెబనాన్‌లో సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్-అమెరికా ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన తదుపరి చర్చలు కూడా వాయిదా పడ్డాయి. శాశ్వత శాంతి ఒప్పందంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ. వాన్స్.. స్విట్జర్లాండ్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. అధికారికంగా సాంకేతిక కారణాలే కారణమని వైట్‌హౌస్ తెలిపింది. కానీ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో ఇరాన్ తన ప్రతినిధి బృందాన్ని పంపడంలో జాప్యం చేస్తోందన్న వార్తలు వెలువడ్డాయి. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో పశ్చిమాసి యాలో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న ఆశలు వ్యక్తమయ్యాయి. కానీ లెబనాన్‌లో తాజా దాడులతో ఆ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ఒప్పందం తర్వాత మాట్లాడిన వాన్స్.. ఇజ్రాయెల్‌కు పరోక్ష హెచ్చరిక కూడా చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇజ్రాయెల్ పట్ల అత్యంత సానుకూలంగా వ్యవహరిస్తున్న నాయకుడు ట్రంప్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. ఇప్పటికే యుద్ధంతో అల్లకల్లోలంగా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు ఏ దిశగా వెళ్తాయన్న దానిపై ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. లెబనాన్‌లో హింస ఆగకపోతే ఇరాన్-అమెరికా శాంతి ప్రయత్నాలకు గండిపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పారేసే ఉడన్ నూడుల్స్‌తో కాగితం తయారు!



మొదటిపేజీ తరువాయి - జపాన్‌కు చెందిన పరిశోధకులు ఒక అద్భుతమైన ఆవిష్కరణను వెలుగులోకి తీసుకువచ్చారు. ఆహార యోగ్యం కాని, వ్యర్థంగా పారేసే నూడుల్స్ సహాయంతో అత్యంత దృఢమైన, పర్యావరణహిత కాగితాన్ని వారు రూపొందిస్తున్నారు. ఉడన్ నూడుల్స్‌కు ప్రసిద్ధి చెందిన కాగవా ప్రిఫెక్చర్‌లో ఆహార వ్యర్థాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఈ వినూత్న ప్రక్రియను అభివృద్ధి చేశారు. కాగవా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ నవోటకా టనాకా నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా, పారేసిన నూడుల్స్‌ను నీరు, ఎంజైమ్‌లతో కలిపి గ్లూకోజ్‌గా మారుస్తారు. అనంతరం ఈ గ్లూకోజ్‌ను ఎసిటిక్ యాసిడ్ బ్యాక్టీరియాకు ఆహారంగా ఇస్తారు. కొన్ని రోజుల వ్యవధిలో, ఈ సూక్ష్మజీవులు నీటి ఉపరితలంపై సెల్యులోజ్‌తో కూడిన ఒక పలుచని పొరను సృష్టిస్తాయి. ఆ పొరను సేకరించి, గాలికి ఆరబెట్టడం ద్వారా నాణ్యమైన కాగితాన్ని తయారు చేస్తారు. ఈ పద్ధతిలో తయారైన కాగితం సాధారణ కాగితం కంటే ఎంతో దృఢంగా ఉండటమే కాకుండా, నీటిలో తడిసినా సులభంగా చిరగదని పరిశోధకులు వెల్లడించారు. అంతేకాకుండా, ఇది పూర్తిస్థాయిలో బయోడిగ్రేడబుల్ కావడంతో పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. ఒక సర్వింగ్ ఉడన్ నూడుల్స్‌తో సుమారు 5 నుంచి 10 వరకు ఏ4 సైజు కాగితపు షీట్లను తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ పరిశోధన కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, ఇప్పటికే ఒక స్థానిక సామాజిక సంక్షేమ సంస్థకు ఈ సాంకేతికతను బదిలీ చేశారు. తద్వారా దివ్యాంగులకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. స్థానిక రెస్టారెంట్లు తాము పారేసే నూడుల్స్‌ను ఈ తయారీ కోసం అందజేస్తుండటంతో, ఆహార వ్యర్థాల నిర్మూలనలో సమాజ భాగస్వామ్యం కూడా పెరిగింది. భవిష్యత్తులో ఈ కాగితాన్ని ప్యాకేజింగ్ మెటీరియల్‌గా, చేపల ఎరగా ఉపయోగించే అంశాలను కూడా పరిశీలిస్తున్నారు.

# మా అత్త త్వరగా చనిపోయేలా చూడు స్వామీ




మొదటిపేజీ తరువాయి - సాధారణంగా గుడికి వెళ్లిన భక్తులు తమకు మంచి జరగాలని, ఉద్యోగం రావాలని, ఆరోగ్యం కుదుటపడాలని దేవుడిని కోరుకుంటారు. కానీ, ఓ మహిళ మాత్రం తన అత్త చనిపోవాలని దేవుడికి మొరపెట్టుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. తన కోరికను కరెన్సీ నోటుపై రాసి హుండీలో వేసిన ఈ ఘటన అనంతపురం జిల్లాలో వెలుగుచూసింది. హుండీ లెక్కింపు సందర్భంగా ఈ వింత కోరికను చూసి అధికారులు, భక్తులు నిర్ఘాంతపోయారు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరులో ప్రసిద్ధి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఉంది. తాజాగా ఆలయ అధికారులు హుండీ కానుకలను లెక్కించడం ప్రారంభించారు. ఈ క్రమంలో వారికి కొన్ని 20 రూపాయల నోట్లు కనిపించాయి. వాటిపై రాసి ఉన్న రాతలు చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఓ నోటుపై "స్వామీ.. మా అత్త వేధింపులు తట్టుకోలేకపోతున్నాను.. తొందరగా మా అత్త చనిపోయేలా చూడు" అని రాసి ఉండగా, మరో నోటుపై "స్వామీ.. మా అత్త త్వరగా చనిపోవాలి" అని రాసి ఉంది. ఈ విషయం బయటకు తెలియడంతో స్థానికంగా కలకలం రేగింది. అత్తగారి మరణాన్ని కోరుతూ ఓ కోడలు ఏకంగా దేవుడికే మొక్కుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కుటుంబంలో అత్త పెట్టే హింసలు, వేధింపులు ఏ స్థాయికి చేరితే ఓ కోడలు ఇంతటి తీవ్రమైన నిర్ణయం తీసుకుంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. తన బాధను ఎవరికీ చెప్పుకోలేక, మానసిక ఒత్తిడితో ఆ మహిళ ఈ విధంగా దేవుడికి తన ఆవేదనను తెలియజేసి ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఆలయాల హుండీలను ప్రజలు కేవలం కానుకలు సమర్పించడానికే కాకుండా తమ ఆవేదనలు, ఫిర్యాదులు, అభిప్రాయాలు తెలిపే వేదికగా కూడా వాడుకుంటున్న ఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. రెండు నెలల క్రితం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో సౌకర్యాలు సరిగా లేవంటూ ఓ భక్తుడు రాసిన లేఖ హుండీలో లభించడం సంచలనం సృష్టించింది. అలాగే, గతేడాది అనంతపురం జిల్లాలోనే ఓ ఆలయంలో దొంగతనం చేసిన వ్యక్తులు, నెల రోజుల తర్వాత ఆ డబ్బును తిరిగి హుండీలో వేసి, క్షమించమంటూ ఓ లేఖను కూడా వదిలి వెళ్లారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 15 వేల మందితో ప్రతిజ్ఞ




మొదటిపేజీ తరువాయి - వస్తువులు, వసతి గృహ విద్యార్థులకు 10 వస్తువులు, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో కూడిన కిట్లు అందించారు. పాఠశాలలు, కళాశాలలను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలనే సమున్నత లక్ష్యంతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా 15 వేల మంది విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. విద్యార్థుల అవసరాలు తీర్చేలా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్స్ ఉన్నాయని తెలిపారు. మంచి పని అందరూ స్వాగతించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. "ప్రధాని స్ఫూర్తితో డ్రగ్స్ కట్టడి కోసం ఒక గవర్నర్‌గా హిమచల్‌ప్రదేశ్‌లో కార్యక్రమాలు చేపట్టాను. ఇక్కడ ముఖ్యమంత్రితో కలిసి డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరి భాగస్వామ్యంతో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాం. ప్రత్యేక విద్యార్థులకు రూ.1505 తో కిట్, గురుకుల విద్యార్థులకు రూ.3 వేలతో కిట్ ఇస్తున్నట్లు చెప్పారు. కిట్‌లో పుస్తకాలు, యూనిఫాం వంటి సామగ్రి ఉన్నాయి. ఇది కేవలం సామగ్రి పంపిణీ కార్యక్రమం కాదు. సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం, మంచి విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, నిబద్ధతకు ఇది నిదర్శనం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా శాఖ విధ్వంసమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. డైట్, కాస్మోటిక్ ఛార్జిలను పెంచామని గురుకుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడనే ఆరోపణలను సీఎం రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా విద్యా రంగాన్ని చక్కదిద్దేందుకు కృషి చేస్తున్నారని స్పష్టంచేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులను సత్కరించి, గవర్నర్, సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**చౌటుప్పల్ జూన్19 (వార్త వేకువ):** కాంగ్రెస్ అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగ పరిరక్షణ,సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు మరింత బలంగా,అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం దేశానికి అవసరమని అన్నారు.దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి,ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ లు కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోటుబుక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి



**చౌటుప్పల్,జూన్19 (వార్త వేకువ):** చౌటుప్పల్ మండల పరిధి అల్లాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ టేకుల మంజులా దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోటుబుక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎక్కడో ఉన్న ప్రైవేటు పాఠశాలలలో తమ పిల్లలను పంపించి,విద్యను డబ్బులు ఇచ్చి కొనుక్కునే బదులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వం వారికి ఉచిత విద్యనే కాకుండా వారికి అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో డిగ్రీలు,పీహెచ్డీ చేసిన అధ్యాపకులు ఉంటారని,వారి ద్వారా నాణ్యమైన విద్య విద్యార్థినీ విద్యార్థులకు అందుతుందన్నారు.ఇప్పుడున్న రాజకీయ నాయకులు,అధికారులు అందరూ గతంలో ప్రభుత్వ పాఠశాల,ప్రభుత్వ కళాశాలలో చదివిన వారే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బోయిని లింగస్వామి యాదవ్,వార్డు సభ్యులు యంజాల అమృత,సామ సుమిత్ర పెద్దిరెడ్డి,గ్రామ పెద్దలు దిలీప్ రెడ్డి,నర్సిరెడ్డి,అర్ధ సత్తిరెడ్డి,శివ సాయి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవం



**వెల్దండ జూన్ 19 (వార్తా వేకువ) :** వెల్దండ మండల కేంద్రంతో పాటు చొక్కన్నపల్లిలో బొడ్రాయి ప్రతిష్టాపన 4వ వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బొడ్రాయి, గ్రామ, కుల దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు కవిత రమేష్, వాణి పురుషోత్తం, మంజుల శ్రీను, శేఖర్, దేవేందర్, మల్లీశ్వరి రంగనాథం, వెంకటేష్ , మానస రాజు,రమేష్ , సునీత ఆనంద్ , రవీందర్ రెడ్డి , మట్ట భరత్ గౌడ్ ,శంకరయ్య ,కొయ్యల పుల్లయ్య గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కల్వకుర్తి నియోజకవర్గం లో కని విని ఎరుగని రీతిలో వినూత్న ప్రయత్నానికి తెరతీసింది





**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (వార్త వేకువ):** తలకొండపల్లి మండల చౌరస్తాలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 10 కోట్లతో ఉప్పల ఆశ్రమ బాలికల పాఠశాలను మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ లక్ష్మారెడ్డి , సబిత ఇంద్రారెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తదితరులు విచ్చేసి పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని బాలికలకు ఆరవ తరగతి నుండి జూనియర్ కాలేజీ ఇంటర్ వరకు విద్యను అభ్యసించడానికి దాదాపు 350 మంది విద్యార్థులు ఇప్పటికే అడ్మిషన్ తీసుకున్నారని భవిష్యత్తులో 500 దాకా విద్యార్థుల సంఖ్యను పెంచి నిరుపేదలకు విద్యను అందించి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేస్తామని , ఈ పాఠశాల కేవలం నియోజకవర్గ స్థాయిలో కాకుండా తెలంగాణ, ఆంధ్ర వంటి ప్రాంతాల నుండి కూడా విద్యార్థులుకు అవకాశం కల్పిస్తున్నామని , ఇందులో ఎటువంటి స్వార్థం లేదని ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పై అగ్ని ప్రమాదం



**నాగర్ కర్నూల్ జిల్లా, వెల్దండ జూన్ 19 (వార్త వేకువ) :** శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి పై అగ్ని ప్రమాదం. రోడ్డు పై వెళుతున్న బైక్ లో అకస్మాత్తుగా రాజుకున్న మంటలు.అప్రమత్తమైన బైకర్. బైక్ దిగగానే మంటల్లో పూర్తిగా కాలి బూడిదైన బైక్ ఈ ప్రమాదంలో ఎటువంటి గాయాలు కాకుండా బయట పడ్డ బైకర్. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపంలో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో సాయి కిరణ్ అనే యువకుడు తన బైక్ ఎన్.ఎస్ 200 బజాజ్ పల్సర్ లో పెట్రోల్ కొట్టించి తిరిగి పెద్దాపూర్ గ్రామానికి వెళుతుండగా అకస్మాత్తుగా మంటలు రావడం గమనించిన సాయి కిరణ్ వెంటనే అప్రమత్తమై బైక్ ను రోడ్డు పై అపి దిగేసరికి పెద్ద ఎత్తున మంటలు చెలరేగి మంటల్లో తన బైక్ పూర్తిగా కాలి పోయింది. క్షణాల్లో ఈ ప్రమాదం జరిగిందని రెండు లక్షల విలువ చేసే బైక్ కాలి బూడిదవధైన సరే యువకుడు ప్రాణాలతో బయట పడటంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు.

# ఎమ్మెల్యే సమక్షంలో సర్పంచ్ తో సహా పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**భద్రాద్రి జిల్లా జూన్ 19 (వార్త వేకువ) :** పినపాక నియోజకవర్గంలో నీ కరకగూడెం మండలంలో, కాంగ్రెస్ పార్టీకి,మరింత,బలం,చేకూరింది.ఎమ్మెల్యే, పాయం, చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సమక్షంలో వివిధ, పార్టీ,లకు చెందిన నాయకులు, గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్,పార్టీలో,చేరారు.కరకగూడెం,మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మ తల్లి గుడి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మండల, కాంగ్రెస్,పార్టీ,అధ్యక్షులు,ఇక్బాల్,హుస్సేన్,ఆధ్వర్యంలో,కన్నాయిగూడెం గ్రామపంచాయతీ చెందిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ కల్తీ విజయ్, ఉపసర్పంచ్ స్వర్ణలత, నలుగురు వార్డు సభ్యులతో పాటు పలు, కుటుంబాలు,అలాగే బట్టుపల్లికి చెందిన, మండల టీడీపీ నాయకులు ఆవుదొడ్డి శ్రీనివాస్, రామారావు మాటూరి, ఉప్పలి నాగేష్, మాటూరి బాబు తదితరులతో పాటు పలు కుటుంబాలు, ఎమ్మెల్యే పాయం వారికి కాంగ్రెస్ పార్టీ కండువులు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. వారు చేరి తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ,ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కొత్తగా పార్టీలో చేరిన, ఇతర పార్టీల నాయ కులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం, మాట్లాడుతూ, రాష్ట్ర,కాంగ్రెస్,ప్రభుత్వం,అమలు, చేస్తున్న,సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలపై విశ్వాసంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ కరకగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, నాయకులు ప్రతి కార్యకర్త, అంకితభావంతో, పని చేయాలని,పిలుపునిచ్చారు.ఈ, కార్యక్రమంలో మండల, అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, జిల్లా నాయకులు ఎర్ర సురేష్, ముఖ్య నాయకులు రాందాస్ నాయక్, జలగం కృష్ణ, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కన్నాయిగూడెం గ్రామ పెద్దలు కోడెం నాగేశ్వరావు, యూకే, కేశవరావు, కలం లక్ష్మయ్య, కలం నాగేశ్వ రావు, ఇరప,బుచ్చయ్య,ఇరప,వెంకటనరసయ్య, కలం నరసయ్య, కలం సాగర్, కలం సాంబమూర్తి, తోలం రమేష్, కోడెం రామారావు, యూ కే, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెసరో మినుము కందిచారుకు కూరగాయలు పంటలకు బోనస్ తో పాటు కొనుగోలు గ్యారెంటీ కల్పించాలి.

**కోతులను నియంత్రించాలి.**

**ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి.**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, బొంతు రాంబాబు.**



**కొణిజర్ల జూన్ 19 (వార్త వేకువ) :** ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి అంటే పెసరు వినవు కంది చెరకు కూరగాయలు పంటల ఉత్పత్తులకు బోనస్ అమలు చేయాలని కోతులను నియంత్రించాలని తెలంగాణ రైసు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం కొనిజర్ల మండలంలో రైతు సంఘం పంటల సాగు పరిస్థితి పై అధ్యయన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలంటే ప్రధానమైన సమస్యలు కోతులు నియంత్రణతో పాటు పంటల ఉత్పత్తులకు బోనస్ అమలు చేయడం కొనుగోలు గ్యారెంటీ కల్పించాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల వరి సాగుకు రైతులు ఇష్టపడటం లేదని రాష్ట్ర యూనిట్గా కాకుండా జిల్లా యూనిట్గా వాతావరణ పరిస్థితులు వరి పంటకు వచ్చే తెగుళ్లు దిగుబడి ఆధారంగా వరి రకాల ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాలలో టి పి టి 5204 సాంబ వసూరి తప్ప ఇతర ఆరు రకాల ఖమ్మం జిల్లా రైతన్న ఆశించిన స్థాయిలో దిగుబడులు రావని ఆలోచనలో ఉన్నారు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన ధాన్యం మొక్కజొన్న డబ్బులు రైతులకు అందించాలని బ్యాంకులో నగదు రైతులకు ఇవ్వకుండా రేషన్ విధించడం సరికాదని అన్నారు. ప్రభుత్వం ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాషా ప్రసాద్ పురుషోత్తం కాసిం వెంకటప్పయ్య గోపాలరావు సాంబశివరావు మంగీలాల్ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం నూతన సిఐ,ఎల్లయ్య,ను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి జిల్లా జూన్ 19 (వార్త వేకువ) :** అశ్వాపురం పోలీస్ స్టేషన్, లో నూతన, బాధ్యతలు, సీఐ,సిలువేరు, ఎల్లయ్య, స్వీకరించిన ,సందర్భంగా, శుక్రవారం,మర్యాద పూర్వకంగా కలిసిన,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఓరు గంటి భిక్షమయ్య, నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు,ఆవుల రవి, తూము పెద్ద వీర రాఘవులు,ఈ సందర్భంగా వారు, సిఐ. ఎల్లయ్య,కు పూల బొకే అందించి ఘనంగా శాలువు లతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా ఓరుగంటి బిక్షమయ్య గాదకేశవరెడ్డి, ఇరువురు మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతలపై గాని జరుగుతున్న అక్రమ రవాణా గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు తరలింపు విషయంలో,చర్యలు చేపట్టాలని కోరుతూ,మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సేవలు అందించాలని, కోరుకుంటూ, భవిష్యత్తులో సీఐ ఎల్లయ్య, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు సబ్కా పిచ్చయ్య, మచ్చా నరసింహారావు, కుంజా జాన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చు వెంకటరమణ, మానాది వెంకన్న, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్-చౌటుప్పల్ డివిజన్ సర్వసభ్య సమావేశం

**నూతన డివిజన్ కార్యవర్గ ఎన్నిక**



**చౌటుప్పల్,జూన్19 (వార్త వేకువ) :** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చౌటుప్పల్ డివిజన్ సర్వసభ్య సమావేశం డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి,జిల్లా కార్యదర్శి అమర్నాథ్,చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ డి.ఎస్.మల్లికార్జున,ఏఓ మాదా జానయ్య,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.వెంకటేష్,అదనపు కార్యదర్శులు పి.తిరుమలయ్య,కోశాధికారి శ్రీనివాసరెడ్డి,డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి,ట్రెజరర్ సురేష్, ఆదనపు కార్యదర్శి నోముల యాదయ్య చౌటుప్పల్ మరియు భువనగిరి డివిజన్ కార్యవర్గ సభ్యులు,డివిజన్ సభ్యులు,లీడర్లు,సెక్షన్ లీడర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ డి.ఎస్.మల్లికార్జున మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగులు 24 గంటలు ప్రజలకు నిరంతరాయంగా సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని,విధి నిర్వహణలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.జిల్లా అధ్యక్షులుపడిగం యాదగిరి మరియు జిల్లా కార్యదర్శి అమర్నాథ్ లు మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడిలో విధులు నిర్వహిస్తున్నారని,ఉద్యోగుల హక్కులు,సంక్షేమం మరియు సేవా సమస్యల పరిష్కారం కోసం 1104 యూనియన్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యం లారీ పట్టివేత

**ఆంధ్రా నుండి చత్తీస్గడ్ తరలుతు పట్టుబడ్డ లారీ.**

**సుమారు 28 నుండి 30 టన్నులు. స్థానిక ఎస్సై మేడ ప్రసాద్**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జూన్ 19 (వార్త వేకువ) :** బూర్గంపాడు మండల కేంద్రంలో ఎస్సై మేడ ప్రసాద్ కి పట్టుబడ్డ పిడిఎఫ్ రైస్ లారీ. సాధారణ తనికిల్లో భాగంగా అనుమాన స్పథంగ ఉన్న లారీ ఎక్కి పరిశీలించిన ఎస్సై మేడ ప్రసాద్ సుమారు 28 నుండి 30 టన్నుల పిడిఎఫ్ రైస్ గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినారు. ఇట్టి లారీ ఆంధ్రా నుండి చత్తీస్గడ్ తరలుతున్నట్లు తెలిపిన డ్రైవర్. ఆంధ్రా నుండి ఛత్తిషగాడ్ రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు లారీ డ్రైవర్ పోలీస్ విచారణలో తెలిపారు.

# స్కూల్ యందు నూతన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకములు అందజేసిన కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జూన్ (వార్త వేకువ) :** బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీలోని కృష్ణ సాగర్ ఎస్సీ కాలనీ లోనీ ఎంపి యుపిఎస్ స్కూల్ నందు నూతన పాఠ్యపుస్తకములు, నోట్ పుస్తకములు సర్పంచ్ తాటి వాణి, ఉప సర్పంచ్ బి. మోహన్ రావు చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తాటి వాణి మాట్లాడుతూ పిల్లలందరు మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రుల కష్టాలను చూసి ఉన్నత స్థాయిలోకి ఎదగాలని కోరుకుంటున్నానని తెలియజేసినారు.పిల్లలు ఎదిగి పెద్ద వారై ప్రేయజకాలు అయితే పెద్దలు ఎంతో సంతోషిస్తారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, స్కూల్ హెచ్ఎం, తోటి ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎం నాగిరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు.11.27 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**భద్రాద్రి జిల్లా జూన్ 19 (వార్త వేకువ) :** కరకగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన,పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, పాయం వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా, మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,27,000 విలువైన ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్, చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం, మాట్లాడుతూ ,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి ,కుటుంబాలకు ముఖ్యమంత్రి, సహాయ,నిధి, ఎంతో, ఉపయోగకరంగా, ఉంటోందన్నారు. ప్రజల అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, వైద్య ఖర్చులు మరియు ఇతర అత్యవసర అవసరాలకు సహాయం అందిస్తోందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే, పాయం, పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,పార్లమెంట్ సభ్యులు, రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో యువత, రైతులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి,చేస్తున్నారని,ప్రజా,సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు, సౌలం, కేశవరావు, తోలెం,నాగేశ్వరరావు,కరకగూడెం సర్పంచ్, పోలేబోయిన సుజాత, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, బాడిశ పార్వతి, తోలెం రమేష్, తోలెం సావిత్రి, ఏళ్లబోయిన ముత్తమ్మ,ఎర్రం,పొట్టయ్య, మరియు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు అభిమానులు, యువకులు,తదితరులు,పాల్గొన్నారు.

# ఘనంగా గణేశ్వరం పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం.



**రఘునాధపాలెం జూన్ 19 (వార్త వేకువ) :** గణేశ్వరం పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ రఫీక్ పాషా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా గ్రామాలలో పాఠశాలలో చెట్లను ఎక్కువగా పెంచాలని పచ్చదనం పరిశుభ్రతను పాటించాలని, చెట్లను ఎక్కువగా పెంచడం వల్ల మనిషి ఆరోగ్యం గా ఉంటాడని, అందువల్ల ప్రజలందరూ కూడా చెట్లు ఎక్కువగా పెంచాలని చెట్లును ఎక్కువగా పెంచడం వల్ల వర్షాలు ఎక్కువగా కురుస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్ గోపాల్ రావు ఎన్ వెంకటేశ్వర్లు ఏ విజయలక్ష్మి గ్రామస్తులు ఉపేందర్ లింగయ్య బాబు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో**



**భద్రాద్రి జిల్లా జూన్ 19 (వార్త వేకువ) :** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మణుగూరు పట్టణ కేంద్రంలోని, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ,కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు ఫిరినాకి, నవీన్, మాట్లాడుతూ, దేశ ప్రజల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి గొంతుకగా నిలుస్తున్న నాయకుడిగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, రాహుల్ గాంధీ,ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు,జిల్లా ప్రధాన కార్యదర్శి పొలామూరి రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మైనార్టీ అధ్యక్షులు రహీమ్ పాషా, సర్పంచ్ లు కలబోయినా మాధవరావు, జగిడి ప్రసాద్, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మానస, కృష్ణవేణి, కూచుపూడి బాబు,కుర్రం రవి, తుపూడి శ్రీను, సిరపు గణేష్ రెడ్డి, అబ్దుల్లా, డైరెక్టర్ గుండగని నాగేశ్వరరావు, సుబ్రమన్యం, సాంబ, శ్రీను, సలీమ్, మాధురి, స్వరూప,శ్యామల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ

**సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాట యోధుడు రాహుల్ గాంధీ**

**యువ భారత ఆశయాలకు ప్రతీక రాహుల్ గాంధీ**

**కర్నూలు డిసిసి అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు**

**కర్నూల్ :** భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారిని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వివిధ సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు."భారత్ జోడో యాత్ర ద్వారా దేశాన్ని ఏకం చేసిన రాహుల్ గాంధీ గారు ఈ దేశ యువతకు స్ఫూర్తి. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అలుపెరగని పోరాటం చేస్తోంది. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగుల హక్కుల కోసం ఆయన చేస్తున్న పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది."అని "రాహుల్ గాంధీ గారి ఆశయాల స్ఫూర్తితో కర్నూలు జిల్లాలో ప్రతి గడపకూ కాంగ్రెస్ సిద్ధాంతాన్ని తీసుకెళ్తాం. 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చూడటమే మా లక్ష్యం" అని క్రాంతి నాయుడు గారు అభిప్రాయపడ్డారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు 50 మంది



యువకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. రాహుల్ గాంధీ గారి జన్మదిన పురస్కరించుకొని పార్టీ కార్యాలయ ఆవరణలో చెట్లు నాటారు. అనంతరం రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, రాష్ట్ర నాయకులు యం పాట్రిక్ దేవిడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై క్రాంతి నాయుడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సజ్జాద్ హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత, రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్,



రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పగిడాల అమన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాట్రిక్ దేవిడ్, ఓబీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కె భాగ్య లక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న స్వామి డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రియాజుద్దీన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, కల్లూరు ప్రభాకర్, వశీ భాష, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ దూద్ పీరా మొదలగువారు అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థల ముట్టడికి పిలుపు

**ఎమ్మిగనూరు :** జూన్ 22న భారీ ఎత్తున తరలిరావాలి బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ ఎమ్మిగనూరులోని నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టం ( ఆర్ టి ఎఫ్) స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం



మోపుతున్నాయని బహుజన సమైక్య సమితి బీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ ఆరోపించారు.పుస్తకాలు, యూనిఫారాలు, ఇతర విద్యా సామగ్రి పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై పలుమార్లు విద్యాశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.అందువల్ల విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల హక్కుల పరిరక్షణ కోసం 2026 జూన్ 22వ తేదీ సోమవారం ఉదయం 10:00గంటలకు ఎమ్మిగనూరులోని నారాయణ విద్యాసంస్థల ఎదుట భారీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

**ప్రధాన డిమాండ్లు**

అధిక ఫీజుల వసూళ్లపై సమగ్ర విచారణ నిర్వహించాలి.అక్రమంగా వసూలు చేసిన ఫీజులను తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలి. పుస్తకాలు, యూనిఫారాలు మరియు ఇతర వస్తువులను నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని బలవంతం చేసే విధానాన్ని వెంటనే నిలిపివేయాలి. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నివేదికను ప్రజలకు వెల్లడించాలి.ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.విద్యను వ్యాపారంగా మార్చి ప్రజలను దోచుకుంటున్న కార్పొరేట్ విద్యా వ్యవస్థపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామతీర్థం అమరేష్ పిలుపునిచ్చారు.విద్య హక్కు వ్యాపారం కాదు అక్రమ ఫీజుల దోపిడీని అరికట్టుదాం మన బిడ్డల భవిష్యత్తును కాపాడుకుందాం.

## ఫీజులతో సంబంధం లేకుండా రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థులందరికీ మెస్ సౌకర్యం కల్పించాలి

**ఆకలితో ఉన్న విద్యార్థులు చదువుపై ఎలా శ్రద్ధ పెడతారు**

**మెస్ బిల్లుల చెల్లింపునకు గడువు ఇవ్వాలి; అప్పటివరకు భోజనం నిలిపివేయడం దుర్మార్గం**

**విద్యార్థి సంఘాల డిమాండ్**

**కర్నూల్ :** రాయలసీమ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఫీజుల చెల్లింపుతో సంబంధం లేకుండా తక్షణమే మెస్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, విద్యార్థులను ఆకలితో ఉంచడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విద్యార్థి సంఘాల ఖాళీ ప్లేట్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాయి ఉదయ్, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి నాగార్జున, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ మాట్లాడుతూ, గ్రామీణ,



వెనుకబడిన ప్రాంతాల నుండి వచ్చి ఉన్నత చదువుల కోసం విశ్వవిద్యాలయంపై ఆధారపడిన పేద విద్యార్థులను మెస్ బిల్లుల పేరుతో భోజనానికి దూరం చేయడం అన్యాయమన్నారు. ఆకలితో అలమటించే విద్యార్థులు చదువుపై ఎలా శ్రద్ధ పెట్టగలరని వారు ప్రశ్నించారు. ఫీజులు కట్టలేదనే సాకుతో విద్యార్థులకు భోజనం నిలిపివేయడం వల్ల వారి విద్యావకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.ప్రధానంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులకు మెస్ బిల్లులు చెల్లించడానికి విశ్వవిద్యాలయ పరిపాలనా విభాగం తగిన సమయాన్ని (గడువును) ఇవ్వాలి.విద్యార్థులు ఆ గడువులోపు బిల్లులు చెల్లించేంతవరకు, క్యాంపస్‌లో ఉన్న విద్యార్థులందరికీ నిరంతరాయంగా భోజన సదుపాయాన్ని అందించాలి.విద్యాసంస్థలు కేవలం నిబంధనలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సంక్షేమం మరియు మానవీయ కోణంలో ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించాలి.విశ్వవిద్యాలయ అధికారులు తక్షణమే స్పందించి మెస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## చిన్నారి మోహిత్ ని ఆదుకోండి

**ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న చిన్నారి కుటుంబీకులు**



**కృష్ణగిరి :** కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలానికి చెందిన మూడు సంవత్సరాల మోహిత్ ఆచారి అనే చిన్నారికి విస్కార్ట్ ఆల్ట్రిచ్ సెండ్ రుమ్ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధి కారణంగా బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చేస్తేనే బాబు బ్రతికే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ వైద్యానికి సుమారుగా 15 నుంచి 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యుల అంచనా వేశారు. చిన్నారి తండ్రి హరిశంకర్ నిరుపేద రైతు కుటుంబం చిన్నారి మోహిత్ కు అంత ఖర్చు చేసి వైద్యం అందించే ఆర్థిక స్తోమత ఆయనకు లేదు కాని చిన్నారిని బ్రతికించు కోవడానికి తన శక్తి మేరకు కృషి చేస్తూ మానవతా హృదయాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆ చిన్నారి వైద్య ఖర్చులకు సమాజంలోని అందరం ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందరు స్పందించి తమ వంతు చిన్న సహాయం అందించి వారికి అండగా నిలబడదామని కొందరు మానవత హృదయులు కోరుతున్నారు . మంచి మనస్సుతో ఆదుకోవాలనుకునే వారు కమ్మరి హరి శంకర్ ఫోన్ ఫే ,గూగుల్ ఫే 7093382745 ఈ నెంబర్ కు పంపించి ఆదుకోవాలని కోరుతున్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు :** కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి రైతులకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘానికి సంబంధించిన ఎరువుల గోదామును ప్రారంభించారు. రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఓటీపీ విధానం ద్వారా పారదర్శకంగా ఎరువులను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సహకార సంఘం ఆవరణలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని విధాలుగా రైతులకు అండగా నిలుస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు



జరుగుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అనంతరం గత నెలలో ఎర్రకోట గ్రామ పర్యటన సందర్భంగా గ్రామస్తులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎల్ఎల్‌సీ కాలువను పరిశీలించారు. కాలువకు అడ్డంగా ఉన్న మట్టి పిల్లర్లు, సిమెంట్ దిమ్మలు, కట్టెలను తొలగించి నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎంఎస్పి, డబల్యూ ఏ-82, డబ్ల్యూ ఏ-83, డబ్ల్యూ ఏ-84 కాలువలను సందర్శించి, కాలువల ఇరువైపులా పెరిగిన కంపు చెట్లను తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని



సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విరూపాక్షి రెడ్డి, మాజీ అధ్యక్షులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేటీ వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గౌస్ పీరా, డైరెక్టర్లు మురళీకృష్ణారెడ్డి, కేసన్న, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వే పై అవగాహన బ్రాహ్మణపల్లి గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి

**ఓర్వకల్ :** బ్రాహ్మణపల్లి గ్రామంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి గ్రామసభ నిర్వహణ ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యా మిలీ సర్వే విజయవంతంగా పూర్తిచేయ బడింది. సర్వే అనంతరం గ్రామసభ నిర్వ హించి, గ్రామ ప్రజలకు సర్వే వివరాలు తెలియజేసి



అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సేకరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందే విధంగా సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఓర్వకల్లు మండల అధ్యక్షులు దుగ్గపాటి నాగిరెడ్డి , డీ ఎల్ డీ ఓ అశ్విని కుమార్ , స్పెషల్ ఆఫీసర్ వి. సుధీర్ , పంచాయతీ కార్యదర్శి జయ పరిమళ పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రాంతి మృతిపై సమగ్ర విచారణ జరపాలి



**మంత్రాలయం :** మాదిగ క్రాంతి ఆత్మహత్య అత్యంత విషాదకరమైన ఘటన ఈ ఆత్మహత్యకు కారణమైన కృష్ణలంక సిఐ.నాగరాజును తక్షణమే రిమూవ్డ్ ఫర్ సర్వీస్ చేయాలి.ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూల్ జిల్లా నాయకులు గుండెపోగుల నేపాల్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తక్షణమే క్రాంతి ఆత్మహత్య విషయం పై స్పందించాలి.లేనియెడల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు,బందులు,రాస్తారోకోలు, నిర్వహిస్తామని ప్రభుత్వానికి పోలీసులకు హెచ్చరిక తెలియ జేస్తున్నాం. మాదిగల ఓట్లు కావాలి మాదిగల ఓట్ల ద్వారా ప్రజా ప్రతినిధులు అవుతున్నారు కానీ మాదిగల ప్రాణాల గురించి ఏ రాజకీయ నాయకుడు ఎందుకు మాట్లాడడం లేదు.మాదిగలు అంటే ఏమిటో చూపిస్తాం.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాదిగ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం వారు మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కుమారుడు అయిన క్రాంతి నేను మాదిగగా పుట్టడమే నా తప్పా క్రాంతి ఆవేదనకు గురై క్రాంతి కృష్ణ లంక సీఐ నాగరాజు గత మూడు నెలలుగా దాడి చేసి వేధింపులకు గురిచేసి వేధింపులను భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమైన ఘటన పార్టీ కోసం కష్టపడిన నాయకుడి కుటుంబానికి నేడు మిగిలింది కన్నీరు, వేదనే ఒక యువకుడు "నేను మాదిగగా పుట్టడమే నా తప్పా" అని ప్రశ్నిస్తూ ప్రాణాలు కోల్పోవడం సమాజాన్ని కలచివేస్తోంది. ప్రజాస్వామ్యంలో ఒక పౌరుడు, ఒక మాదిగ యువకుడు న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి, పూర్తి స్థాయి విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.క్రాంతి మరణానికి కారణమైన పరిస్థితులను వెలికితీసి కుటుంబానికి న్యాయం చేయాలి.పార్టీ గెలుపుకోసం కష్టపడ్డ మాదిగ నాయకుడి కొడుకు మృతి ఇదేనా అధికారానికి వచ్చిన తర్వాత ఇచ్చిన బహుమానం రాబోయే రోజుల్లో ప్రభుత్వాలకు మేము ఏంటో చూపిస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్



**ఓర్వకల్ :** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహి స్తున్న టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం హుస్సే నపురం పీ హెచ్ సి పరిధిలోని ఓర్వకల్ గ్రామంలో నిర్వహించారు. ప్రతి గ్రామంలో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం,రాత్రి పూట చెమటలు,బరువు తగ్గిపోవడం,60 ఏళ్ళు పైబడిన వారు,పొగ త్రాగువారు, మద్యం సేవించు వారు, పౌస్తికాహర లోపం ఉన్న వారికి అందరికి టీబీ గళ్ళ పరీక్షలు మరియు ఎక్షరేలు చేయించాలన్నారు.ఇందులో భాగంగా నిక్షయ్ శిబిరలు ఏర్పాటు చేసి జన భగీదారి లో భాగంగా గ్రామంలోని ప్రజలకు టీబీ గురించి తెలియచేసి,టీబీ వ్యాధి గురించి ఉన్న మానసిక రుగ్మతను తీసివేయాలని, వీటితో పాటు ఎవరైనా నిరుపేద టీబీ రోగులకు గ్రామ స్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాలన్నారు.గ్రామం లోని టీబీ వ్యాధిని జయించిన వారితో వారి అనుభవలను ప్రజలతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగ అనసూయ , గ్రామ పెద్దలు,టీబీ సూపర్వైసర్ నిషిత్,ల్యాబ్ సూపర్వైసర్ ఇమ్రాన్,ఆరోగ్య కార్యకర్త మహేశ్వరి,ఇతర ఆరోగ్య సిబ్బంది నూర్ జహాన్, రేణుక,నీరజ, భవ్య స్టాఫ్ శ్రీకాంత్,ఆశలు పాల్గొన్నారు.

## వన్ స్టాప్ సెంటర్: మహిళల రక్షణకు భరోసా

**కల్లూరు :** మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడానికి మరియు బాధితులకు తక్షణ సహాయం అందించడానికి ప్రభుత్వం 'వన్ స్టాప్ సెంటర్'లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వెలుగు ఏపీఎం పుష్పవతి అన్నారు.ఈ కేంద్రాల ద్వారా మహిళలకు అందే ప్రధాన సేవలు ఇవే:తక్షణ సహాయం: హింసకు గురైన మహిళలకు 24/7 అత్యవసర సహాయం అందుబాటులో ఉంటుంది.వైద్య సదుపాయం: బాధితులకు అవసరమైన ప్రాథమిక చికిత్స మరియు వైద్య పరీక్షలు





నిర్వహిస్తారు.పోలీసు సాయం: ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం నుండి, కేసు విచారణ వరకు పోలీసుల సహకారం అందుతుంది.కౌన్సెలింగ్: మానసిక స్థైర్యాన్ని అందించడానికి నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ మరియు మనోవేదన నుండి ఉపశమనం కోసం మార్గదర్శకత్వం చేస్తారు.న్యాయ సలహాలు: బాధితులకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం మరియు న్యాయవాదుల సాయం అందించడం జరుగుతుంది.తాత్కాలిక ఆశ్రయం: రక్షణ అవసరమైన మహిళలకు సురక్షితమైన తాత్కాలిక వసతిని కల్పిస్తారు.ఈ సేవలు అన్నీ ఒకే చోట లభించడం వల్ల బాధితులు ఇబ్బందులు పడకుండా త్వరగా న్యాయం పొందే అవకాశం ఉంది.ఈ వార్తను ఎవరికైనా పంపాలనుకుంటున్నారా మీకు ఎవరైనా నిర్దిష్ట గ్రహీత ఉంటే తెలియజేయండి, నేను పంపుతాను.మానసిక సమస్యలపై పరిష్కారం టోల్ ఫ్రీ నెంబర్:14416, 181,1098,, 112 కార్యక్రమంలో వన్ స్టాప్ సెక్టర్ కేస్ వర్కర్ జ్యోత్స్న, కోనేరు సంస్థ కోఆర్డినేటర్ మౌనిక, సిఎస్ఎం రామాంజనేయులు, - మహిళ అధ్యక్షులు జూభేద బేగం,జజ - జయమ్మ - జజ - జె.ఎన్. గంగాధర్ - CC - నాగన్న - CC - రాజశేఖర్ - CC - రాముడు - పాల్గొన్నారు.

## జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ కొరకు భూములు కోల్పో యిన ప్రతి రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగము,నష్ట పరిహారం ఇవ్వాలి

**జిల్లా కార్యదర్శి గౌసు దేశాయి**





**కర్నూల్ :** సి.పి.ఎం.జిల్లా కార్యదర్శి (19.06.26)గౌసు దేశాయ్, పి ఎస్ రాధాకృష్ణ, ఎండి ఆనంద్ బాబు, టి రాముడు లతో కూడిన సిపిఎం ప్రతినిధి బృందం తుగ్గలి మండలం జొన్నగిరి దగ్గర నిర్మాణంలో ఉన్న జి యో మైసూ ర్ గోల్డ్ మైనింగ్ ఇండస్ట్రీని పర్య టించి భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల క్రితం 50 ఎకరాల లీజు భూమితో ప్రారంభించిన ఈ పరిశ్రమ దాదాపు 350 ఎకరాల భూమి కొనుగోలు చేసి దానికి అదనంగా 1200 ఎకరాల భూమి కి నామమాత్రం లీజు ఇవ్వడం జరుగుతుంది. పరిశ్రమ నిర్మాణం కంటే ముందు భూములు తీసుకుంటున్న సందర్భంగా రైతులకి అనేక ఆశలు చూపించారు. భూములకు తగినంత నష్టపరిహారం ఇస్తాము అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని నమ్మవలికి మా భూములు తీసుకున్న తర్వాత ఆర్ ఆర్ ప్యాకేజీ కింద ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకున్నా అధికా రులు రాజకీయ నాయకుల మాటలు నమ్మి ఇచ్చిన నష్టప రిహారం తీసుకొని భూములు ఇవ్వడం జరిగింది. భూములు కోల్పోయిన వారికి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పిన వారు క్యాంటీన్లో పని చేయడానికి,వా చ్మెన్ లుగా, టెంపరరీ పనులు యిచ్చి, చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని భూములు కోల్పో యిన బొల్లవానిపల్లె, పగిడి రాయి, జొన్నగిరి రైతులు తమ ఆవేదన ను వెలిబుచ్చారు. అందువలన అధికారులు మరియు 24న ఆ ప్రాంతంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు భూములు ఇచ్చిన రైతంగానికి న్యాయం చేయ వలసినది గా సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## దళిత విద్యార్థులు విద్యార్థి సంఘాల్లో ఉండకూడదా?

**దళిత విద్యార్థి సంఘాల నాయకులు అంటే ఎందుకు అంత చిన్న చూపు**



**గోనెగండ్ల :** దళిత విద్యార్థి సంఘాల నాయకులను కుల అహంకారంతో అవమానించిన గోనెగండ్ల హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.దళిత విద్యార్థి సంఘాల నాయకులను కులహంకారంతో అవమానించిన జాకీర్ హుస్సేను తక్షణ విధుల నుంచి సస్పెండ్ చేయాలి. ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం.దళిత విద్యార్థి సంఘాల నాయకులను కుల అహంకారంతో అవమానపరిచిన గోనెగండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని సిపిఐ ( ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ, పి డి ఎస్ యు ,బీసీ, ఎస్సీ, ఎస్టి మైనార్టీ విద్యార్థి సమైక్య,మాల మహానాడు, ఎమ్మెస్ ఎఫ్, సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోనెగండ్లలో ధర్నా నిర్వహించి అనంతరం పిజిఆర్ఎస్ లో ఆదోని సబ్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# ఎకరా రూ.237 కోట్లు - భూమి దక్కించుకున్న వెంచర్స్ కు హైకోర్టు నోటీసులు

**మే 6న రాయదుర్గంలో 5 ఎకరాల**

**భూమికి ఈ-వేలం నోటిఫికేషన్**

**విక్రయాన్ని సవాల్ చేస్తూ ఎస్‌బీఐ**

**మూడు పిటిషన్లు దాఖలు**

**తదనంతర ప్రక్రియను 3 వారాల**

**పాటు నిలిపివేస్తున్నట్లు హైకోర్టు**

**మధ్యంతర ఉత్తర్వులు**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం పన్?మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 5 ఎకరాల భూమి వేలానికి మే 6న ఈ-వేలం నోటిఫికేషన్? జారీ చేసిన సంగతి తెలిసిందే. తదనంతర ప్రక్రియను 3 వారాల పాటు నిలిపివేస్తున్నట్లు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వేలంలో ఎకరం రూ.237 కోట్ల చొప్పున ఐదెకరాలు దక్కించుకున్న గౌరా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లెటర్ ఆఫ్ అవార్డు జారీ చేశారన్న వాదనను పరిగణనలోకి తీసుకుని స్టే ఉత్తర్వులు జారీ చేసింది. గౌరా వెంచర్స్‌కూ నోటీసులిచ్చింది.మూడు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వం, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)ను ఆదేశిస్తూ విచారణ వాయిదా వేసింది. మే 6న వెల్లడించిన వేలం నోటిఫికేషన్‌తో పాటు వినతిపత్రం తిరస్కరణ, విక్రయాన్ని సవాల్ చేస్తూ ఎస్‌బీఐ మూడు పిటిషన్లు దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ సుదీర్ఘ విచారణ జరిపారు.రియల్ ఎస్టేట్ అభివృద్ధికి అప్పగిస్తున్నారా : ఈ సందర్భంగా న్యాయమూర్తి స్పందిస్తూ 'ఉపాధి కల్పనలో భాగంగా పరిశ్రమలకు భూములు కేటాయిస్తారని, మీరు రియల్ ఎస్టేట్ అభివృద్ధికి అప్పగిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ఐదెకరాల భూమిని పొందిన కంపెనీ ఉపాధి కల్పిస్తుందా? రియల్ ఎస్టేట్ కోసమా అని అడిగారు. ఎస్?బీఐ నుంచి భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం వేలం నోటిఫికేషన్ జారీ చేశారా భూ కేటాయింపును రద్దు చేసినట్లయితే ఎస్‌బీఐ చెల్లించిన సొమ్మును ఇవ్వకుండా వేలం ఏ ప్రాతిపదికన నిర్వహించారని ప్రశ్నించారు. అంతకుముందు ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి, టీజీఐఐసీ తరఫున ఎస్.నిరంజన్‌రెడ్డి, ఎస్‌బీఐ తరఫున అదనపు సొలిటర్ జనరల్ ఎన్.వెంకటరామన్, సీనియర్ న్యాయవాది బీ.ఎస్.ప్రసాద్‌లు సుదీర్ఘ వాదనలు వినిపించారు.వాస్తవాలు వెల్లడించని ఎస్‌బీఐ : టీజీఐఐసీతో




చర్చించి ప్రత్యామ్నాయ భూమికి అంగీకరించిన విషయాన్ని పిటిషన్‌లో ఎస్‌బీఐ ప్రస్తావించలేదని టీజీఐఐసీ తరఫున న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మే 4న నిర్వహించిన సమావేశంలో తాజాగా డీపీఆర్? సమర్పిస్తే 2.57 ఎకరాలను శేరిలింగంపల్లి మండలంలో కేటాయించడానికి టీజీఐఐసీ అంగీకరించిందన్నారు. ఆ తర్వాత వేలం నోటిఫికేషన్? జారీ అయిందని వెల్లడించారు.19న వేలం నోటిఫికేషన్‌పై పిటిషన్ వేసిందన్నారు. 2010లో రూ.100 కోట్ల భూమిని రూ.13 కోట్లకే కేటాయించారని చెప్పుకొచ్చారు. నిర్మాణాలు చేపట్టకపోవడంతో కేటాయింపు రద్దు చర్యలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. 28న వేలం పూర్తయ్యాక 29న సవాల్ చేస్తూ మరో పిటిషన్ వేసిందని తెలిపారు. ఈ దశలో యథాతథ స్థితిలోనే కొనసాగాలని ఉత్తర్వులిస్తే రూ.1200 కోట్లు చెల్లించిన ప్రైవేటు సంస్థ పరిస్థితి ఏమిటని ప్రస్తావించింది. అంత సొమ్ముతో కొనుగోలు చేసిన వారు స్విమ్మింగ్ పూల్ కట్టుకున్నా ప్రశ్నించడానికి వీల్లేదన్నారు. అది చెల్లించిన సొమ్మును ప్రభుత్వం దారి మళ్లిస్తే ప్రశ్నించవచ్చని పేర్కొన్నారు.భూముల వేలాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది : 2010లో భూమిని కేటాయిస్తే 2023 వరకు బ్యాంకు ఎలాంటి పనులు చేపట్టలేదని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను వేలం ద్వారా విక్రయించడాన్ని సుప్రీం కోర్టు సమర్థించిందని వెల్లడించారు. 16 సంవత్సరాలు ఎలాంటి పనులు చేపట్టకుండా కేవలం మూడు ఏటీఎంలు పెట్టి వినియోగిస్తున్నామంటే సరికాదని ఉద్ఘాటించారు. ఈ పిటిషన్ విచారణార్హం కాదన్నారు.ప్రభుత్వ వాదన ఆశ్చర్యం : వేలంలో కొనుగోలు చేసిన భూమిలో స్విమ్మింగ్ పూల్ నిర్మించుకున్నా ప్రశ్నించరాదన్న ప్రభుత్వ వాదన ఆశ్చర్యం కలిగిస్తోందని ఎస్‌బీఐ తరఫున అదనపు సొలిటర్ జనరల్ ఏఎస్‌జీ వెంకటరామన్ పేర్కొన్నారు. భూమి కేటాయించినా పనులు చేపట్టకుండా ఒక్క ఎస్‌బీఐ మాత్రమే జాప్యం చేయడం లేదని స్పష్టం చేశారు. 2011 నుంచి 2021 వరకు ప్రభుత్వం భూమికి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. వేసవి సెలవుల కోర్టులో పిటిషన్ దాఖలు చేశామన్నారు. వేలం పూర్తయిన తరువాత పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. 19న పిటిషన్ దాఖలు చేస్తే 28కి వాయిదా పడగా సెలవు కావడంతో 29కి వాయిదా వేశారని చెప్పారు.వేలం మాత్రం సెలవు రోజే నిర్వహించారని అన్నారు. 2.5 ఎకరాలు ప్రత్యామ్నాయంగా ఇవ్వడానికి ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తిరస్కరిస్తూ బ్యాంకు లేఖ రాసిందని చెప్పుకొచ్చారు. గడువు పొడిగింపునకు 2021 జులై 7న ప్రభుత్వం అంగీకరించిందని వెల్లడించారు. 9న టీజీఐఐసీ కూడా ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. భూకేటాయింపు రద్దు చేయకముందే ఎస్‌బీఐకి వేలం నోటిఫికేషన్ వచ్చింది. బ్యాంకు చెల్లించిన సొమ్మును వాపసు ఇవ్వకుండానే వేలం ప్రక్రియ పూర్తి చేసింది."2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని కోర్టు ఆదేశించింది. 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఇంకోసారి హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రానికే తలమానికంగా దేశంలోనే రెండో అతిపెద్ద కార్పొరేట్? కార్యాలయాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని బ్యాంకు నిర్ణయించింది. తుది వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉన్నాం. మే 6కు ముందున్నట్లు యథాతథస్థితి ఉత్తర్వులు ఇవ్వాలి" - బీ.ఎస్. ప్రసాద్, సీనియర్ న్యాయవాది

# ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**జూన్ 25 నుంచి వెబ్ ఆప్షన్లు**

**రాష్ట్రవ్యాప్తంగా 37 సహాయ కేంద్రాలు**

**25వ తేదీ నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం**

**జులై 10లోపు మొదటి విడత సీట్ల**

**కేటాయింపు**




తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ ప్రక్రియ ఈరోజు నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు ఈరోజు నుంచి స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. 22వ తేదీ నుంచి పది, ఇంటర్ విద్యార్హత, క్యాస్ట్, ఇన్‌కమ్ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలి. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 37 హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేశారు.కాలేజీలు, కోర్సుల కోసం వెబ్ ఆప్షన్లు : ఈసారి కొత్తగా ఉమ్మడి కరీంనగర్? జిల్లాలోని శాతవాహన వర్సిటీ పరిధిలోని హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాలలో సైతం సెంటర్‌ను కేటాయించినట్లు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తయితేనే కన్వీనర్ కోటాలో కౌన్సెలింగ్ ద్వారా సీటు కోసం పోటీపడేందుకు అవకాశం ఉంటుంది. జూన్ 25వ తేదీ నుంచి విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కళాశాలలు, కోర్సులను ఎంచుకునేందుకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది.ఇదీ షెడ్యూల్...జూన్ 19 నుంచి 28: ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి.22 నుంచి 29 : సర్టిఫికెట్ వెరిఫికేషన్.జూన్ 25 నుంచి జులై 01: వెబ్ ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ.జులై 4వ తేదీలోపు : మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.జులై 5 నుంచి 7 : అవసరమైతే వెబ్ ఆప్షన్లు మార్చుకోవడం, లేదంటే మాక్ కౌన్సెలింగ్ ఆప్షన్లే ఫైనల్ వంటివి చేసుకోవచ్చు.జులై 10లోపు : ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు24వ తేదీ నాటికి స్పష్టత : ఈసారి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలో 1,44,704 మంది కనీస అర్హత మార్కులు సాధించారు. సాధారణంగా ప్రతి ఏటా 90 వేల నుంచి 95 వేల మంది కౌన్సెలింగ్‌కు హాజరవుతుండగా దాదాపు 80 వేల మంది ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందుతున్నారు. గత ఏడాది కన్వీనర్ కోటా కింద సుమారు 92 వేల సీట్లు ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరానికి సీట్ల పూర్తి వివరాలు ఈ నెల 24వ తేదీ నాటికి తేలనుంది.వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ఫీజు రీయింబర్స్‌మెంట్ : కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉంటేనే ప్రభుత్వం ఏ విద్యార్థికైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించనుంది. సంబంధిత తహసీల్దారు ఇచ్చిన తాజా ఇన్?కమ్? సర్టిఫికెట్‌ను సర్టిఫికెట్ వెరిఫికేషన్ సందర్భంగా అధికారులకు సమర్పిస్తేనే ఉపకార వేతనాలను పొందేందుకు విద్యార్థులు అర్హులు అవుతారు. గ్రామీణ, పట్టణ, నగర అన్ని ప్రాంతాలవారికీ ఇదే నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.వారికి మొత్తం ప్రభుత్వమే చెల్లింపు : ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఫీజు ఎంత ఉన్నా ప్రస్తుతం ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్ చదివి, ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించిన వారికి కూడా పూర్తి బోధనా రుసుములను సర్కారే చెల్లిస్తుంది. 10 వేలలోపు ర్యాంకు పొందిన వారికి మాత్రమే సామాజికవర్గాలతో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించేందుకు అవకాశం ఉంది.వారం రోజుల్లోనే ఫలితాలు : ఎప్‌సెట్ (జ్యూరాజజు) ఫలితాలను మే 17వ తేదీన అధికారులు విడుదల చేశారు. గతేడాది కంటే ఇంజినీరింగ్‌లో ఈసారి 0.1 శాతం ఉత్తీర్ణత పెరిగింది. ఇంజినీరింగ్ విభాగంలో 1,97,241 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 1,44,704 మంది మంది విద్యార్థులు అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 84,954 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే, 73,294 మంది ప్రవేశాలకు అర్హత సాధించారు. ఈసారి ఎప్‌సెట్ పరీక్షలు ముగిసిన వారం రోజుల్లోనే ఫలితాలను ప్రకటించారు.

# తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు

**ఆ జిల్లాల్లో మాత్రం వడగాలులు**

**పలు జిల్లాల్లో ఈదురుగాలులతో**

**కూడిన వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ**

**రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గురువారం**

**భారీగా కురిసిన వర్షాలు**

**ఈదురుగాలులకు నేలకూలిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలు**

**వర్షానికి తడిసిముద్దైన భాగ్యనగరం**

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. 13 జిల్లాల్లో మాత్రం వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు మండలాల్లో వడగాలులు వీస్తాయని సూచించింది. రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలను ప్రజలను బెంబేతెత్తిస్తున్నాయి. ఏకంగా 146 మండలాల్లోని జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఎన్‌లినో ప్రభావం, రుతుపవనాల్లో వేగం తగ్గడంతో రాష్ట్రంలోని వాతావరణంలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. కొన్ని జిల్లాల్లో వర్షాలు పడుతుండగా మరికొన్ని జిల్లాలో వడగాల్పుల తీవ్రత కొనసాగుతోంది. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులుపాటు కొనసాగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని పలుచోట్ల భారీ వర్షం కురిసింది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలి దుమారానికి కొన్ని చెట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం మాటూరులో అధికంగా 6.3 శాతం వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు.మాటురులో అత్యధికంగా 6.3 శాతం : గురువారం రాష్ట్రంలో పలుచోట్ల భారీవర్షాలు కురిసాయి. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం మాటూరులో అధికంగా 6.3 శాతం వర్షపాతం నమోదైంది. భారీవర్షంతో భాగ్యనగరం తడిసిముద్దైంది. ఈదురుగాలులకు పలుచోట్ల భారీవృక్షాలు, స్తంభాలు నేలకూలి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రధాన రహదారులన్నీ జలమయమై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఇవాళ, రేపు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండగా మరికొన్ని జిల్లాల్లో వడగాల్పులు వీయనున్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది.వర్షపు నీటితో రోడ్లు జలమయం : రాత్రి పొద్దుపోయాక జీహెచ్‌ఎంసీ పరిధిలో భారీవర్షం కురిసింది. ఈదురుగాలులకు నాంపల్లిలోని విజయనగర్‌లో విద్యుత్‌స్తంభం ఆటోపై పడింది. దీంతో ఆటో ధ్వంసమైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. రాజేంద్రనగర్ సహా పలు ప్రాంతాల్లో వాన పడింది. రహదారులపై నిలిచిన వర్షపు నీరును హైడ్రా అధికారులు తొలిగించారు. కుత్బుల్లాపూర్ బాపు నగర్, తెలంగాణ తల్లి విగ్రహం డ్రైనేజీ, వర్షపు నీటితో రోడ్లు జలమయయ్యాయి.గ్రేటర్ పరిధిలోని ఖైరతాబాద్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్?బాగ్, నారాయణగూడ, హిమాయత్ నగర్, అఫ్జల్ గంజ్, ఏంజె మార్కెట్, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ప్రభుత్వ, ప్రేవేటు ఉద్యోగులు,



బాటసారులు విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో జడివానతో తడిసిముద్దయ్యారు. రహదారులపై భారీగా నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఫిల్మ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, నాగోల్, మన్సూరాబాద్, సైదాబాద్, సంతోష్‌నగర్, చంపాపేట్‌లో వర్షం కురిసింది.భారీ వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ : నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్, పంజాగుట్ట మైత్రివనం పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ రద్దీ నెలకొనడంతో బంజారాహిల్స్ కేబీఆర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ అదనపు డీసీపీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సునీల్?లు వాహనాల రద్దీ ఏర్పడకుండా స్వయంగా పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా వాహనదారులకు పలు సూచనలు చేశారు.

# సస్పెండైన కృష్ణలంక సీఐ నాగరాజుపై కేసు నమోదు

**గాదె సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు**

**నాగరాజుపై కేసు నమోదు చేసిన విజయవాడ కృష్ణలంక పోలీసులు**

**సాయికృష్ణ అదృశ్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ నాగరాజు**

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో సాయికృష్ణ మాయమైన ఘటనకు సంబంధించి ఇప్పటికే సస్పెన్షన్‌కు గురైన మాజీ సీఐ నాగరాజుపై విజయవాడ కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు.బాధితుడు సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడైన మాజీ సీఐ నాగరాజుపై కృష్ణలంక పోలీసులు పలు తీవ్రమైన 127(4), 127(6), 103(1), 238 బీఎన్?ఎస్ సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. సాయికృష్ణ అదృశ్యంపై విచారణ జరిపేందుకు దర్యాప్తు అధికారి నేడు విజయవాడ రానున్నారు. రాజమహేంద్రవరం ఎస్పీ నరసింహకిశోర్‌ను దర్యాప్తు అధికారిగా నియమించారు. ఆయన తొలుత డీజీపీ హరీష్?కుమార్ గుప్తా, విజయవాడ సీపీ రాజశేఖర బాబులను కలవనున్నారు. వారితో చర్చించాక కృష్ణలంక స్టేషన్‌కు వెళ్లనున్నట్లు తెలిసింది.




# హైదరాబాద్ ఓఆర్ఆర్ పై షాకింగ్ దృశ్యం

**విలాసవంతమైన స్పోర్ట్స్ కారు నడిపిన 11 ఏళ్ల బాలుడు!**

**ఇటీవల రూ.80 లక్షలతో కారును కొనుగోలు చేసిన టోలిచౌకి నివాసి**

**రింగురోడ్డుపై 11 ఏళ్ల కొడుకు చేతికి స్టీరింగ్ ఇచ్చిన వైనం**

**శంషాబాద్ - గచ్చిబౌలి మధ్య ప్రమాదకర డ్రైవింగ్**

**రికార్డు చేసిన వాహనదారులు**

**సామాజిక మాధ్యమాలలో వీడియో వైరల్**

**కారును సీజ్ చేసి, తండ్రిని అరెస్ట్ చేసిన పోలీసులు**



హైదరాబాద్ నగరంలో రోడ్డు భద్రతను, ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా కాలరాస్తూ సాగిన ఒక ప్రమాదకరమైన డ్రైవింగ్ సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. ఔటర్ రింగ్ రోడ్డుపై కేవలం 11 ఏళ్ల వయసున్న బాలుడు ఖరీదైన లగ్జరీ కారును నడుపుతూ కనిపించాడు. జూన్ 11వ తేదీ రాత్రి వేళ టోలిచౌకి ప్రాంతానికి చెందిన అబ్దుల్ హాదీ అనే వ్యక్తి, తాను ఇటీవల రూ. 80 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన సరికొత్త విలాసవంతమైన కారును తన కొడుకు చేతికి ఇచ్చాడు. ఆ బాలుడు శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వెళ్లే మార్గంలో కారును నడుపుతుండగా.. పక్క నుంచి వెళ్తున్న ఇతర వాహనదారులు ఆ దృశ్యాన్ని తమ ఫోన్లలో రికార్డు చేసి ఇంటర్నెట్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో కాస్తా వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ట్యాగ్ చేశారు.ఈ వైరల్ వీడియో ఆధారంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు తక్షణమే దర్యాప్తు ప్రారంభించారు. కారు తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబర్ సాయంతో వాహన యజమాని అబ్దుల్ హాదీని గుర్తించారు. నిబంధనల ప్రకారం మైనర్లకు వాహనం ఇవ్వడం చట్టవిరుద్ధం కావడంతో పోలీసులు సదరు లగ్జరీ కారును స్వాధీనం చేసుకుని, తండ్రిపై తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కానప్పటికీ, జాతీయ రహదారులపై ఇలాంటి బాధ్యతారహితమైన పనులు చేయడం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.అతివేగానికి మరియు ఘోర ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్న ఔటర్ రింగ్ రోడ్డుపై కనీసం డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేని ఒక చిన్న పిల్లాడికి అంతటి ఖరీదైన కారును ఇవ్వడం పట్ల ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్య బాలుడి ప్రాణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతర ప్రయాణికుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. పిల్లల సరదాల కోసం నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం నిందితుడైన తండ్రి పోలీసుల కస్టడీలో ఉన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

# టర్కీలో తెలంగాణ యువతి మిస్సింగ్

**ఇస్తాంబుల్ ఎయిర్‌పోర్ట్‌లో అదృశ్యమైన తెలంగాణ యువతి**

**అమెరికా నుంచి హైదరాబాద్ వస్తుండగా ఘటన**

**ఆచూకీ కోసం రంగంలోకి దిగిన తెలంగాణ ప్రభుత్వం**

**టర్కీలోని భారత కాన్సులేట్ సహాయాన్ని కోరిన అధికారులు**

**విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ**




అమెరికా నుంచి హైదరాబాద్‌కు వస్తూ టర్కీలోని ఇస్తాంబుల్ విమానాశ్రయంలో తెలంగాణ యువతి అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన బొక్క రాజశ్రీ ఆచూకీ లభ్యమయ్యేలా చొరవ చూపాలని తెలంగాణ ప్రభుత్వం ఇస్తాంబుల్‌లోని భారత కాన్సులేట్ జనరల్‌ను కోరింది.రాజశ్రీ అమెరికాలో ఎమ్మెస్ పూర్తి చేసిన అనంతరం హ్యూస్టన్ నుంచి టర్కిష్ ఎయిర్‌లైన్స్ విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరారు. జూన్ 14న ఇస్తాంబుల్ విమానాశ్రయంలో దిగిన ఆమె, అక్కడి నుంచి కనెక్టింగ్ ఫ్లైట్‌లో ప్రయాణించాల్సి ఉంది. అయితే, ఆమె ఆ విమానం ఎక్కలేదని తెలియడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది. హ్యూస్టన్ నుంచి బయలుదేరే ముందు తల్లికి సందేశం పంపిన రాజశ్రీ, అప్పటి నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండటంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీల్‌ఛైర్ సహాయంతో ప్రయాణిస్తున్న ఆమె ఆచూకీపై విమానాశ్రయ అధికారుల నుంచి కూడా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు.ఇటీవల తండ్రి మరణించడంతో రాజశ్రీ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. వారి అభ్యర్థన మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ విషయాన్ని ఇస్తాంబుల్‌లోని భారత కాన్సులేట్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక పోలీసులు, విమానాశ్రయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రాజశ్రీని సురక్షితంగా వెనక్కి తీసుకురావాలని విన్నవించారు.మరోవైపు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఈ వ్యవహారాన్ని కేంద్ర విదేశాంగ శాఖతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దౌత్య మార్గాల ద్వారా ఈ పరిణామాలను తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజశ్రీ ఆచూకీ కోసం ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# శ్రీకాకుళం జిల్లాలో విషాదం రైలు పట్టాలపై తల్లి, ఇద్దరు పిల్లల మృతదేహాలు

**శ్రీకాకుళం జిల్లాలో దారుణం**

**పలాస-తాళభద్ర మధ్య రైలు పట్టాలపై తల్లి, ఇద్దరు పిల్లల మృతదేహాలు**



ఆత్మహత్య లేదా హత్య అనే కోణంలో పోలీసుల దర్యాప్తుక్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు సాఫీగా సాగే కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. చిన్నపాటి కుటుంబ కలహాలకే మనస్తాపానికి గురై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో తాము తనువు చాలించడమే కాకుండా, లోకం తెలియని ముక్కుపచ్చలారని చిన్నారులను కూడా చిదిమేస్తున్నారు.శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పలాస - తాళభద్ర రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలపై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి మృతదేహాలు లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. మృతులను కోటబొమ్మాళి మండలం చలమయ్యపేట గ్రామానికి చెందిన తల్లి గేదెల పూజిత, ఆమె కుమారుడు కుశాంత్ (5), కుమార్తె దీక్షిత (3)గా పోలీసులు గుర్తించారు.కుటుంబ కలహాల వల్లే పూజిత తన పిల్లలతో కలిసి శుక్రవారం తెల్లవారుజామున రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే, ఇది ఆత్మహత్యా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు జరుపుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఒకే ఇంట్లో ముగ్గురు మృతి చెందడంతో చలమయ్యపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..






రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

### నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

### జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

### శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

### బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### మానసిక ప్రశాంతతకు సహాయం



ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

### జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

### కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

### తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

### వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

### రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

## ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

# ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై ట్రంప్ సంతకం

**కానీ ఒక్క హెచ్చరికతో ప్రపంచం మళ్లీ ఆందోళనలోకి**

ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సు వేదికగా అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య దాదాపు నాలుగు నెలలుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇరు దేశాల అధ్యక్షులు బుధవారం ఒక కీలక మధ్యంతర ఒప్పంద పత్రాన్ని అధికారికంగా విడుదల చేశారు. 1979 నాటి ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా, ఇరాన్ దేశాల అధినేతలు ఇద్దరూ నేరుగా సంతకాలు చేసిన మొట్టమొదటి చారిత్రాత్మక ఒప్పందంగా ఇది నిలిచింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇద్దరూ ఈ 14-సూత్రాల ఒప్పంద పత్రంపై ఇంగ్లీష్, ఫార్సీ భాషల్లో డిజిటల్ సంతకాలు చేసినట్లు ఇరు దేశాల అధికారులు ధృవీకరించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ ఇచ్చిన విందుకు ముందు.. చారిత్రాత్మక వెర్సైల్స్ ప్యాలెస్‌లో ట్రంప్ ఈ పత్రంపై సంతకం చేశారు. బుధవారం నుంచే ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తుది శాశ్వత సంధి కోసం ఇరుపక్షాల మధ్యవర్తులు రాబోయే 60 రోజుల పాటు చర్చలు జరిపేందుకు వీలుగా, అంతకుముందు ఏప్రిల్‌లో ప్రకటించిన తాత్కాలిక కాల్పుల విరమణను లెబనాన్‌తో సహా మరో 60 రోజుల పాటు పొడిగించడం ఈ ఒప్పందంలోని ప్రధానాంశం. ఈ ఒప్పంద పత్రం ప్రకారం లెబనాన్‌తో సహా అన్ని రంగాలలో యుద్ధాన్ని తక్షణమే ముగించడం, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిలో "ఎటువంటి రుసుము లేకుండా" అంతర్జాతీయ సముద్ర రవాణాను పూర్తిగా పున్నరంభించడం, ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయడం, ఇరాన్‌పై ఉన్న ఆర్థిక ఆంక్షలను రద్దు చేయడం, స్తంభింపజేసిన బిలియన్ల డాలర్ల ఇరాన్ ఆస్తులను తక్షణమే విడుదల చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అంతేకాకుండా, యుద్ధంలో దెబ్బతిన్న ఇరాన్ పునర్నిర్మాణం కోసం 300 బిలియన్ డాలర్ల ప్రత్యేక పెట్టుబడి నిధిని ఏర్పాటు చేయనున్నారు. అణ్వాయుధాలను నిర్మించబోమని దశాబ్దాలుగా చేస్తున్న వాగ్దానాన్ని ఇరాన్ ఈ ఒప్పందంలో పునరుద్ఘాటించింది. అలాగే అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలో, తన వద్ద ఉన్న సుసంపన్నం చేసిన యురేనియం నిల్వలను అక్కడికక్కడే "డౌన్-బ్లెండింగ్" (సాంద్రత తగ్గించడం) చేయడానికి కూడా అంగీకరించింది. అయితే, ఆ నిల్వలను దేశం దాటించాలన్న ట్రంప్ డిమాండ్‌ను మాత్రం ఇరాన్ తిరస్కరించింది. ఇరాన్ చేతిలో అణుబాంబు కంటే అత్యంత శక్తివంతమైన ఆయుధం..హోర్ముజ్‌పై బాంబు పేల్చిన అమెరికా.. ఈ ఒప్పందాన్ని జీ7 దేశాల (ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడా, అమెరికా) నాయకులు ఏకగ్రీవంగా స్వాగతించారు. వారు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేస్తూ లెబనాన్‌లో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని డిమాండ్ చేశారు.



ఇజ్రాయెల్, ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా దళాల మధ్య ఘర్షణలను తక్షణమే ఆపాలని పిలుపునిచ్చారు. కాగా, ఈ ఒప్పందంపై శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవా సరస్సు తీరంలో అధికారిక సంతకాల కార్యక్రమం ఉంటుందని అమెరికా పేర్కొనగా.. ఇరు దేశాల అధ్యక్షులు ఇప్పటికే సంతకాలు పూర్తి చేసినందున స్విట్జర్లాండ్‌లో ఎలాంటి ప్రత్యేక కార్యక్రమం ఉండబోదని ఇరాన్ స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి అనుమతి లేకుండా అమెరికా యుద్ధానికి వెళ్లడాన్ని యూరప్ దేశాలు మొదటి నుండి వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. ఈ దాడులను తట్టుకుని నిలబడటమే కాకుండా, బిలియన్ల డాలర్ల ఆంక్షల ఉపశమనాన్ని సాధించడం ద్వారా ఇరాన్ ఈ చర్చల్లో పైచేయి సాధించిందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ మతపరమైన ప్రభుత్వం ఇంకా అధికారంలోనే ఉండటం, దాని బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలు నాశనం కాకపోవడం, హిజ్బుల్లా వంటి సంస్థలకు మద్దతు కొనసాగుతుండటమే దీనికి కారణం. ఇరాన్ క్షిపణులన్నింటినీ ధ్వంసం చేస్తానన్న తన పాత వాగ్దానాన్ని వెనక్కి తీసుకున్న ట్రంప్, ఇతర దేశాల వద్ద క్షిపణులు ఉన్నప్పుడు ఇరాన్ వద్ద లేకపోవడం "అన్యాయం" అవుతుందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ ఒప్పందం ద్వారా మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొంటుందని, అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతాయని ఆశిస్తున్నట్లు ట్రంప్ పత్రికా సమావేశంలో తెలిపారు. అయితే, తన దూకుడు స్వభావాన్ని ప్రదర్శిస్తూనే... ఒకవేళ ఇరాన్ ఈ ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తే మళ్లీ వారిపై బాంబుల వర్షం కురిపిస్తామని, ఇరాన్ అధికారులను హతమారుస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "నాకు ఆ ప్రవర్తన నచ్చకపోతే, మనం మళ్ళీ వాళ్ళ తల మధ్యలో బాంబులు వేయడం మొదలుపెడతాం" అని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో చర్చలు జరపనున్న ఇరానీయులను ఆయన "తెలివైన ప్రజలు" అని కూడా అభివర్ణించారు. మరోవైపు, ఇరాన్ ప్రధాన సంధానకర్త మొహమ్మద్ బాఘేర్ ఖాలిబాఫ్ స్పందిస్తూ.. సైనిక చర్య ద్వారా సాధించాలనుకున్న దానికంటే, చర్చల ద్వారా చాలా ఎక్కువ సాధించాం" అని ప్రభుత్వ టెలివిజన్‌లో సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, లెబనాన్‌లో హిజ్బుల్లాపై కఠిన వ్యూహాలను అవలంబిస్తున్న ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును ట్రంప్ సున్నితంగా మందలించారు. "నెతన్యాహు మంచి మనిషే, కానీ కొన్నిసార్లు కొంచెం ఉద్రేకపడతారు. హిజ్బుల్లాకు చెందిన వారు ఎవరైనా భవనంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ ఆ భవనాన్ని కూల్చివేయాల్సిన అవసరం లేదు. బిబి, మీరు కొంచెం మృదువుగా వ్యవహరించవచ్చని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ చర్చల్లో భాగం కాని ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడులు చేసే హక్కు తమకు ఉందని వాదిస్తోంది. బుధవారం కూడా దక్షిణ లెబనాన్ ప్రాంతాలలో ఇజ్రాయెల్ వైమానిక, ఫిరంగి దాడులు కొనసాగించగా, హిజ్బుల్లా జరిపిన డ్రోన్ దాడుల్లో ఐదుగురు ఇజ్రాయెల్ సైనికులు గాయపడ్డారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాడుల మొదటి రోజే ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతోల్లా అలీ ఖమేనీ, ప్రధాన సైనిక కమాండర్లు హతమవడంతో ఈ ఘర్షణలు తీవ్ర ప్రాంతీయ సంక్షోభానికి దారితీశాయి. ప్రధానంగా ఇరాన్, లెబనాన్ దేశాలలో 7,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, పది లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగి, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో తీవ్ర ఆహార సంక్షోభ భయాలు రేకెత్తాయి. అయితే, తాజా అంతర్జాతీయ ఒప్పందం, హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభ వార్తలతో ప్రపంచ మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ ధరలు ఒక్కసారిగా బ్యారెల్‌కు 80 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయి. అయితే ట్రంప్ మళ్లీ హింసను ప్రేరేపిస్తామని హెచ్చరించిన తర్వాత, ధరలు స్వల్పంగా 1% మేర పుంజుకున్నాయి. రాబోయే 60 రోజుల శాంతి ప్రక్రియ మధ్యప్రాచ్య భవిష్యత్తును నిర్ణయించనుంది.

# ఇల్లు కొనకుండానే ప్రతి నెలా చేతికి అద్దె డబ్బులు




ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోన్న నయా బిజినెస్ భారతీయులకు ల్యాండ్ లేదా ఫ్లాట్ కొని, దానిని అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రతి నెలా ఆదాయం సంపాదించడం అనేది ఒక సాంప్రదాయ కల. ఒక మంచి ఫ్లాట్ కొనడం, దానికి అద్దెదారులను వెతకడం, ప్రతి నెలా రెంట్ వసూలు చేయడం.. వినడానికి ఇది చాలా బాగుంటుంది. కానీ, నిజ జీవితంలో ప్రాక్టికల్‌గా చూస్తే ఇందులో ఎన్నో తలనొప్పులు ఉన్నాయి. మెట్రో సిటీలలో ప్రాపర్టీ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి, దానికి తగ్గట్టుగా వచ్చే అద్దె శాతం చాలా తక్కువగా ఉంటోంది. దీనికి తోడు మెయింటెనెన్స్ ఖర్చులు, ఇల్లు ఖాళీగా ఉండే కాలం, అద్దెదారులతో వచ్చే గొడవలు ఎలాగూ ఉంటాయి. అందుకే, ఎలాంటి తలనొప్పులు లేకుండా రెంటల్ ఇన్ కమ్ సంపాదించాలనుకునే వారి కోసం 'రీట్స్' , 'ఇన్విట్స్' రూపంలో ఒక అద్భుతమైన మార్గం అందుబాటులోకి వచ్చింది. పెద్ద ఆఫీస్ కాంప్లెక్స్‌లో మీకూ ఒక చిన్న వాటా! రీట్ అనేది ఒక ప్రత్యేకమైన సంస్థ. ఇది పెద్ద పెద్ద కమర్షియల్ ఆఫీస్ బిల్డింగులు, షాపింగ్ మాల్స్, భారీ వేర్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లను కొనుగోలు చేసి మెయింటెన్ చేస్తుంది. ఈ ప్రాపర్టీలను పెద్ద పెద్ద ఐటీ కంపెనీలకు లేదా బ్రాండ్లకు అద్దెకు ఇస్తారు. ఆ కంపెనీల నుండి వచ్చే భారీ అద్దె ఆదాయంలో సింహభాగాన్ని రీట్స్ సంస్థలు తమ ఇన్వెస్టర్లకు డివిడెండ్ల రూపంలో పంచుతాయి. ఇక్కడ మీరు ఒక బిల్డింగ్ మొత్తాన్ని కొనాల్సిన అవసరం లేదు. దేశంలోనే అత్యంత ఖరీదైన కమర్షియల్ ప్రాపర్టీల పోర్ట్‌ఫోలియోలో ఒక చిన్న భాగాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇక ఇన్విట్ కూడా ఇంచుమించు ఇలాగే పనిచేస్తుంది. కానీ ఇది ఆఫీస్ బిల్డింగులకు బదులుగా.. జాతీయ రహదారులు , పవర్ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు , టెలికాం టవర్ల వంటి మౌలిక వసతుల ప్రాజెక్టులను నిర్వహిస్తుంది. వీటి ద్వారా వచ్చే టోల్ ఫీజు, కరెంట్ బిల్లుల ఆదాయాన్ని ఇన్వెస్టర్లకు క్రమం తప్పకుండా పంపిణీ చేస్తుంది. ఫిజికల్ ప్రాపర్టీ కంటే ఇవి ఎందుకు బెటర్? తక్కువ పెట్టుబడి: మీ దగ్గర కేవలం రూ. 10,000 లేదా రూ. 50,000 మాత్రమే ఉన్నాయనుకుందాం. ఈ డబ్బుతో మీరు ఒక ఐటీ పార్క్ లో ఆఫీస్ స్పేస్ గానీ, పెద్ద వేర్‌హౌస్ గానీ కొనలేరు. కానీ, ద్వారా మీరు ఆ పెద్ద ఆస్తుల నుండి వచ్చే ఆదాయంలో భాగస్వామి కావచ్చు. ల్యాండ్‌లార్డ్ తలనొప్పులు ఉండవు: అద్దెదారులతో మాట్లాడటం, రిపేర్లు చేయించడం, టాక్సులు కట్టడం వంటి ఏ పనులూ మీరు చేయక్కర్లేదు. ప్రొఫెషనల్ ఫండ్ మేనేజర్లే ఈ బాధ్యతలన్నీ చూసుకుంటారు. సులభంగా నగదుగా మార్చుకోవచ్చు ఒక సొంత ఇల్లు లేదా ప్లాట్ అమ్మాలంటే నెలలు లేదా ఏళ్ల సమయం పడుతుంది. అర్జంట్‌గా డబ్బులు కావాలంటే కుదరదు. కానీ, షేర్ మార్కెట్లో లిస్ట్ అయి ఉండే యూనిట్లను మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు కేవలం నిమిషాల వ్యవధిలో అమ్మేసి మీ సొమ్మును వెనక్కి తీసుకోవచ్చు. ఏది ఎంచుకోవాలి ఈ రెండింటిలో ఏది బెస్ట్ అనేది మీ వ్యక్తిగత ఆసక్తిపై ఆధారపడి ఉంటుంది. రీట్స్ పూర్తిగా కమర్షియల్ రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి నడుస్తాయి. ఐటీ కంపెనీల డిమాండ్, సిటీలలో ఆఫీస్ స్పేస్ అద్దెలు పెరగడం వంటి అంశాలు దీని లాభాలను డిసైడ్ చేస్తాయి. మరోవైపు, ఇన్విట్స్ దేశంలో మౌలిక వసతుల వినియోగంపై ఆధారపడతాయి. హైవేలపై ట్రాఫిక్ పెరగడం, దేశంలో విద్యుత్ డిమాండ్, లాంగ్-టర్మ్ ప్రభుత్వ కాంట్రాక్టులు దీని పనితీరును ప్రభావితం చేస్తాయి. చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యభరితంగా మార్చుకోవడానికి ఈ రెండింటిలోనూ ఇన్వెస్ట్ చేస్తుంటారు. సంప్రదాయ పద్ధతిలో మిమ్మల్ని ఒక ఇంటికి యజమానిని చేయకపోయినప్పటికీ.. కోట్లాది రూపాయల పెట్టుబడి లేకుండానే దేశంలోని టాప్ క్లాస్ రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల ద్వారా స్థిరమైన రెంటల్ ఇన్ కమ్ సంపాదించడానికి ఇవి ఒక చక్కని ప్రత్యామ్నాయ మార్గాలు. రెగ్యులర్ ఆదాయంతో పాటు లాంగ్ టర్మ్‌లో క్యాపిటల్ గ్రోత్ కావాలనుకునే వారికి ఇదొక బెస్ట్ మిడిల్ గ్రౌండ్!

# యాక్సెంచర్ జీతాల పెంపు: 50-50 విధానం

మీ జీతంపై ప్రభావం ఎంత సాధారణంగా కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు ఏడాదికి ఒకసారి జీతాల పెంపు ఉంటుంది. బేసిక్ శాలరీపై కొంత శాతం హైక్ ఇస్తుంటారు. దీంతో నెలనెలా వచ్చే జీతం పెరుగుతుంది. కానీ, ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థ యాక్సెంచర్ మాత్రం ఈసారి జీతాల పెంపులో '50:50' అనే కొత్త విధానాన్ని ప్రకటించింది. తమ కంపెనీలో పనిచేస్తున్న సుమారు 7 లక్షల మందికి పైగా ఉద్యోగులకు జీతాల పెంపుపై యాక్సెంచర్ పంపిన ఓ సర్క్యులర్ ఇప్పుడు టెక్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జీతాల పెంపును ఇకపై రెండు భాగాలుగా విభజించి ఇవ్వాలని నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది. అంటే, శాలరీ హైక్‌ను 50:50గా విభజిస్తున్నారన్నమాట. ఉద్యోగికి ఇచ్చే మొత్తం హైక్‌లో 50% మొత్తాన్ని ఎప్పటిలాగే బేసిక్ శాలరీకి శాశ్వతంగా యాడ్ చేస్తారు. దీనివల్ల నెలవారీ జీతం పెరుగుతుంది. ఇక మిగిలిన 50% మొత్తాన్ని జూన్ నెల జీతంతో పాటు ఒకేసారి వన్-టైమ్ పేమెంట్‌గా బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఉదాహరణకు, మీకు 3% జీతం పెంపు లభించిందనుకుందాం. అందులో 1.5% మీ నెలవారీ బేసిక్ శాలరీకి శాశ్వతంగా యాడ్ అవుతుంది. మిగిలిన 1.5% మొత్తాన్ని లెక్కించి, జూన్ నెలలో ఒకేసారి లంప్ సమ్ రూపంలో చేతికి అందిస్తారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కంపెనీ మొత్తం పేరోల్ ఖర్చులను సరిగ్గా నిర్వహించడానికి, అలాగే ఉద్యోగుల చేతిలో తక్షణ నగదు లభ్యతను పెంచడానికే ఈ 50:50 విధానాన్ని తీసుకొచ్చినట్లు యాక్సెంచర్ వివరించింది. ఈ పద్ధతి వల్ల, గతేడాది కంటే ఈసారి ఎక్కువ మంది ఉద్యోగులకు జీతాల పెంపు ఇవ్వగలిగామని కూడా కంపెనీ పేర్కొందిప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు ఈ కొత్త రూల్ వర్తించదు. వారికి ఎప్పటిలాగే పూర్తి హైక్‌ను బేసిక్ శాలరీకే కలుపుతారు. అలాగే, జూన్‌లో ఇచ్చే ఈ వన్-టైమ్ లంప్-సమ్ పేమెంట్‌కు, డిసెంబర్‌లో ఇచ్చే వార్షిక బోనస్‌కు ఎలాంటి సంబంధం ఉండదు. అది వేరు, ఇది వేరు అని కంపెనీ స్పష్టం చేసింది టీసీఎస్ సంచలన నిర్ణయం: 50 వేల మంది ఉద్యోగులకు క్లాడ్ ఏఐ శిక్షణ, ఇకపై జాబ్ సెక్యూరిటీ దీనిపైనే! అంటే, ఈ ఏడాది




ఉద్యోగులకు ఇచ్చే జీతం పెంపులో కొంత భాగం మాత్రమే వారి నెల జీతాన్ని పెంచుతుంది, మిగిలిన సగం జూన్‌లో ఒకేసారి పెద్ద మొత్తంలో అందుతుంది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ఒకేసారి వచ్చే పెద్ద మొత్తానికి పన్నుఎలా లెక్కిస్తారనే దానిపై కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ రేట్లు పడిపోతున్నా మనదేశంలో మాత్రం తగ్గవా

కేంద్ర మంత్రి షాకింగ్ రీజన్! అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు గత కొంతకాలంగా భారీగా పడిపోతున్నాయి. దీంతో భారతదేశంలో కూడా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని, సామాన్యుడికి భారీ ఉపశమనం లభిస్తుందని అంతా భావించారు. అయితే, గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు ఎంత పడిపోయినా.. మన దేశంలో మాత్రం ఇప్పుడప్పుడే పెట్రోల్ ధరలు తగ్గవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి గల కారణాలను, దీని వెనుక ఉన్న అంతర్గత వ్యూహాన్ని కేంద్ర సహాయ మంత్రి సురేష్ గోపి తాజాగా వెల్లడించారు. ధరలు వెంటనే ఎందుకు తగ్గవు? అంతర్జాతీయ మార్కెట్‌లో రేట్లు తగ్గగానే దేశీయంగా ధరలను తగ్గించడం సాధ్యం కాదని కేంద్ర మంత్రి వివరించారు. దీని వెనుక కొన్ని ముఖ్యమైన ఆర్థిక సమీకరణాలు ఉన్నాయి.. గత నష్టాల భర్తీ: గతంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు.. దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సామాన్యులపై భారం పడకుండా ఉండేందుకు ఇక్కడ ధరలను పెంచకుండా స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆ కంపెనీలు వేల కోట్ల



రూపాయల నష్టాలను చవిచూశాయి. ఇప్పుడు అంతర్జాతీయంగా రేట్లు తగ్గినప్పుడు వచ్చే లాభాల ద్వారా ఆ పాత నష్టాలను భర్తీ చేసుకోవాల్సి ఉంటుంది. మార్కెట్ ఒడిదుడుకులు: అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఎప్పుడు ఎలా మారుతాయో చెప్పలేం. ఈ రోజు తగ్గిన ధరలు, రేపు అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల మళ్లీ హఠాత్తుగా పెరగవచ్చు. అందుకే, ఒక స్థిరమైన ట్రెండ్ కనిపించే వరకు దేశీయంగా పెట్రోల్ ధరలు ను తగ్గించకుండా వేచి చూసే ధోరణిని అవలంబిస్తారు. ఆయిల్ కంపెనీల స్థిరత్వమే ముఖ్యం భారతదేశం తన ఇంధన అవసరాల కోసం 85 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇలాంటి స్థితిలో దేశీయ ఆయిల్ కంపెనీల ఆర్థిక ఆరోగ్యం చాలా ముఖ్యం. అవి నష్టాల్లో కూరుకుపోతే దేశ ఇంధన భద్రతకే ప్రమాదం ఏర్పడుతుంది. అందుకే, గ్లోబల్ మార్కెట్‌లో ముడిచమురు ధరల పతనం వల్ల వచ్చే లబ్ధిని ఆయా కంపెనీలు తమ బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేసుకోవడానికి ఉపయోగించుకుంటున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు ఇన్వెస్టర్లు, వినియోగదారులు ఏం గ్రహించాలి? రిటైల్ వినియోగదారులకు ఇప్పుడప్పుడే లీటర్ పెట్రోల్‌పై పెద్ద మొత్తంలో ధరల తగ్గింపు కనిపించకపోవచ్చు. అయితే, రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడం ద్వారా లేదా ఆయిల్ కంపెనీలే నేరుగా ధరలను స్వల్పంగా తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికైతే గ్లోబల్ మార్కెట్‌లో ధరలు తగ్గినప్పటికీ.. దేశీయంగా ధరల తగ్గింపు కోసం మరికొంత కాలం వేచి చూడక తప్పదని కేంద్ర మంత్రి మాటలను బట్టి స్పష్టమవుతోంది!

# మొదలైపోయిన ఏఐ దండయాత్ర

**భారత్‌లో 37 శాతం ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు మాయం!**



మీ ఉద్యోగాన్ని తినేస్తుంది".. ఈ మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా వినిపిస్తున్న భయం ఇది. చాట్ జీపీటీ, క్లాడ్, కోడెక్స్ వంటి అధునాతన ఏఐ టూల్స్ వాడకం పెరిగిపోతుండటంతో.. భవిష్యత్తులో ముఖ్యంగా ఫ్రెషర్లకు ఉద్యోగాలు దొరకడం కష్టమేనని అంతా భావించారు. అయితే, ఈ మార్పు భవిష్యత్తులో కాదు.. ఆల్రెడీ జరిగిపోయిందని చెప్తోంది ప్రముఖ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ , పియర్సన్ సంయుక్తంగా నిర్వహించిన తాజా స్టడీ. ఈ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒక వంతు ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలను ఇప్పటికే ఏఐ సిస్టమ్స్ రీప్లేస్ చేసేశాయి. భారత్‌లో మరింత స్పీడ్! ప్రపంచవ్యాప్తంగా సగటున 33 శాతం ఎంట్రీ-లెవల్ పనులను ఏఐ చూసుకుంటుంటే.. భారతదేశంలో ఈ సంఖ్య ఏకంగా 37 శాతంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే పాశ్చాత్య దేశాల కంటే భారతీయ కంపెనీలు చాలా వేగంగా ఏఐ సాంకేతికతను తమ రోజువారీ పనుల్లోకి అడాప్ట్ చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. టీసీఎస్ వంటి దిగ్గజాలు కొత్త రిక్రూట్‌మెంట్లు తగ్గించడం, మెటా వంటి గ్లోబల్ కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగాల కోత విధించిన తరుణంలో ఈ నివేదిక రావడం గమనార్హం. ఇండియా, యూకే, యూఎస్‌లలోని దాదాపు 750 మంది హెచ్‌ఆర్ లీడర్ల అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను రూపొందించారు. ఇందులో 18 శాతం మంది ప్రతినిధులు.. తమ కంపెనీల్లోని సగానికి పైగా ప్రాథమిక పనులను ఏఐ కే అప్పగించేశామని ఓపెన్‌గా ఒప్పుకున్నారు. ఉద్యోగాలు పోతున్నాయా? రూపాంతరం చెందుతున్నాయా అయితే, ఈ మార్పు వల్ల ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయని కంగారుపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెప్తున్నారు. ఏఐ వల్ల ఉద్యోగులపై సాధారణ పనుల భారం తగ్గి, వారు మరింత విలువైన ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టే అవకాశం దొరుకుతుంది. మేనేజర్లుగా మారనున్న ఉద్యోగులు: సర్వేలో పాల్గొన్న 96 శాతం మంది హెచ్‌ఆర్‌లు.. రాబోయే ఐదేళ్లలో ఎంట్రీ-లెవల్ పొజిషన్స్ అన్నీ 'ఏఐ సిస్టమ్స్‌ను సూపర్‌వైజ్ చేసే' లేదా 'మేనేజ్ చేసే' ఉద్యోగాలుగా మారిపోతాయని అంచనా వేస్తున్నారు. కొత్త రోల్స్ క్రియేషన్: 94 శాతం మంది ప్రతినిధులు.. ఇప్పటివరకు మార్కెట్లోనే లేని సరికొత్త ఉద్యోగాలను ఏఐ సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ కూడా గతంలో ఉద్యోగాల నష్టంపై హెచ్చరించినప్పటికీ, తాజాగా తన మాట మార్చారు. "ప్రస్తుతం ఏఐ టూల్స్‌ను ఎక్కువగా వాడుతున్న కంపెనీలే.. కొత్త ఉద్యోగులను కూడా ఎక్కువగా హైర్ చేసుకుంటున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ.. ఏఐ వల్ల ఉద్యోగాలన్నీ పోతాయని ముందే ఒక ముగింపునకు వచ్చేవాళ్లు తప్పుగా ఆలోచిస్తున్నారని విమర్శించారు. ప్రాధాన్యత పెరిగిన తర్వాత కంపెనీల రిక్రూట్‌మెంట్ స్ట్రాటజీ పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు కంపెనీలు టెక్నికల్ నాలెడ్జ్ కంటే 'హ్యూమన్ స్కిల్స్' (మానవ నైపుణ్యాలు) కే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నాయి. సర్వే ప్రకారం 97 శాతం మంది హెచ్‌ఆర్‌లు.. కమ్యూనికేషన్, లీడర్‌షిప్ వంటి 'సాఫ్ట్ స్కిల్స్' ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. 67 శాతం మంది.. గతంలో కంటే ఇప్పుడు 'లిబరల్ ఆర్ట్స్' డిగ్రీలు ఉన్నవారిని ఎక్కువగా గౌరవిస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు, నాన్-టెక్నికల్ ఉద్యోగాలకు కూడా ఏఐ పరిజ్ఞానం ఉండటం తప్పనిసరి అవుతోంది. ఇండియాలోని 91 శాతం సంస్థలు.. టెక్నికల్ రంగానికి చెందని అభ్యర్థులకు కూడా ఏఐ స్కిల్స్ ఉండాలని కోరుకుంటున్నాయి. అయితే, ఏఐ ఆధారిత పని వాతావరణానికి సరిపోయే సరైన ప్రతిభ గల అభ్యర్థులను వెతకడంలో 61 శాతం కంపెనీలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నవారు కూడా ఏఐ అప్‌స్కిల్లింగ్ కోసం కంపెనీలపై ఒత్తిడి తెస్తున్నారు. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా మనల్ని మనం అప్‌డేట్ చేసుకోకపోతే మాత్రం రేపటి రేసులో వెనుకబడిపోవడం ఖాయం!

# పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం అదిరిపోయే గిఫ్ట్




ఈ నెలలోనే అకౌంట్లలోకి 8.25% వడ్డీ డబ్బులు!దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ చందాదారులు తమ పీఎఫ్ అకౌంట్లలో వడ్డీ డబ్బులు ఎప్పుడు పడతాయా అని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. వారి నిరీక్షణకు తెరదించుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 26) గానూ డిపాజిట్లపై 8.25 శాతం వడ్డీ రేటును ఖరారు చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ వడ్డీ డబ్బులు ఈ నెలలోనే దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 7 కోట్లకు పైగా ఉద్యోగుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్! సాధారణంగా ఈపీఎఫ్ఓ అత్యున్నత నిర్ణాయక మండలి అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ వడ్డీ రేటును ప్రతిపాదించిన తర్వాత, దానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలోని సీబీటీ.. గత మార్చి 2, 2026 నాడే ఈ వడ్డీ రేటును 8.25 శాతంగా నిర్ణయించింది. తాజాగా ఫైనాన్స్ మినిస్ట్రీ కూడా దీనికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, కార్మిక శాఖ ఆదేశాల ప్రకారం ఈ నెలలోనే లబ్ధిదారుల అకౌంట్లలో వడ్డీ సొమ్మును డిపాజిట్ చేయడానికి ఈపీఎఫ్ఓ రంగం సిద్ధం చేసింది. కొత్త ఎకోసిస్టమ్‌తో ఇన్స్టంట్‌గా డబ్బులు జమ! గతంలో పీఎఫ్ వడ్డీ అకౌంట్లలో పడటానికి చాలా నెలల సమయం పట్టేది. కానీ, ఇప్పుడు జ్యూఖీ డెవలప్ చేసిన సరికొత్త డిజిటల్ సిస్టమ్ ద్వారా.. కేంద్రం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే చాలా వేగంగా, నేరుగా కస్టమర్ల అకౌంట్లలో వడ్డీ డబ్బులు క్రెడిట్ అయిపోతాయని అధికారిక వర్గాలు తెలిపాయి. వరుసగా మూడో ఏడాది అదే వడ్డీ రేటు కేంద్ర ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది కూడా పీఎఫ్ వడ్డీ రేటును 8.25 శాతం వద్దే స్థిరంగా కొనసాగించింది. ఒకప్పుడు అంటే 2021-22 లో పీఎఫ్ వడ్డీ రేటును 4 దశాబ్దాల కనిష్ట స్థాయి అయిన 8.10 శాతానికి తగ్గించారు. ఆ తర్వాత 2022-23లో దానిని 8.15 శాతానికి, ఆ మరుసటి ఏడాది 8.25 శాతానికి పెంచారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఇతర సేవింగ్స్ స్కీమ్స్‌తో పోలిస్తే 8.25 శాతం వడ్డీ రేటు అనేది ఉద్యోగులకు చాలా లాభదాయకమైన విషయమనే చెప్పాలి.గడిచిన కొన్ని ఏళ్లలో పీఎఫ్ వడ్డీ రేట్లు ఎలా మారుతూ వచ్చాయో ఒకసారి పరిశీలిస్తే.. 1977-78 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రేటు 8.00 శాతంగా ఉండేది. ఆ తర్వాత కాలంలో ఇది మారుతూ వచ్చి, 2011-12లో 8.25 శాతానికి చేరింది. తదనంతరం 2012-13లో 8.50 శాతానికి పెరగ్గా, 2013-14 , 2014-15 సంవత్సరాల్లో 8.75 శాతంగా స్థిరంగా కొనసాగింది. 2015-16లో మరింత పెరిగి 8.80 శాతానికి చేరుకుంది. ఆ తర్వాతి సంవత్సరాల్లో క్రమంగా తగ్గుతూ వచ్చింది. 2016-17లో 8.65 శాతానికి, 2017-18లో 8.55 శాతానికి పడిపోయింది. అయితే 2018-19లో మళ్లీ స్వల్పంగా పెరిగి 8.65 శాతానికి చేరినప్పటికీ, 2019-20 నాటికి తిరిగి 8.50 శాతానికి తగ్గింది. కోవిడ్ మహమ్మారి సమయం , ఆ తర్వాత 2020-21, 2021-22 సంవత్సరాల్లో పీఎఫ్ వడ్డీ రేటు నాలుగు దశాబ్దాల కనిష్ట స్థాయి అయిన 8.10 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత నెమ్మదిగా కోలుకుంటూ 2022-23లో 8.15 శాతానికి, 2023-24లో 8.25 శాతానికి పెరిగింది. ఇప్పుడు ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూడా అదే 8.25 శాతం వడ్డీ రేటును కేంద్రం కొనసాగిస్తోంది. ఫైనాన్స్ మినిస్ట్రీ ఆమోదం వచ్చేసింది కాబట్టి, పీఎఫ్ ఖాతాదారులు ఈ నెలాఖరు కల్లా తమ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ద్వారా గానీ, ఉమాంగ్ యాప్ లేదా ఈపీఎఫ్ఓ అధికారిక పోర్టల్‌లోకి వెళ్లి గానీ పాస్‌బుక్ చెక్ చేసుకుంటే పెరిగిన వడ్డీ బ్యాలెన్స్ క్లియర్ గా కనిపిస్తుంది!

